




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 20 నవంబర్ 2025


## కోటి మంది మహిళలకు

# రెండు దఫాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ....

-సీఎం రేవంత్ రెడ్డి, -గ్రామీణ ప్రాంతాలలో నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు 65 లక్షల చీరల పంపిణీ

-మార్చి 1 నుంచి మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాలలో 35 లక్షల చీరల పంపిణీ

-2034 నాటికి కోటీ మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ సంకల్పం

-ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేసిన సీఎం





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

కోటి మంది మహిళలకు రెండు దఫాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బుధవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి , కోమటిరెడ్డి వెంకటరెడ్డి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు లతో కలిసి వీడియో సమావేశం నిర్వహించగా, ఈ వీసీలో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో

2లో

## ఆకాశమే హద్దుగా

# ఎదిగేందుకు మహిళలకు ప్రభుత్వ తోడ్పాటు.....

-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు రఘునాధపాలెం మండల కేంద్రంలో చిల్డ్రన్ హెూమ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మంత్రి తుమ్మల





**రఘునాథ పాలెం, సూర్య మేజర్ న్యూస్:**

ఆకాశమే హద్దుగా ఎదిగేందుకు మహిళలకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు బుధవారం రఘునాధపాలెం మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయం వద్ద కోటి 35 లక్షల రూపాయలతో చేపట్టను న్న బాల సదనం భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి శంకు స్థాపన చేశారు. అనంతరం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గరీబీ హఠావో నినాదంతో పేదల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహా నాయకురాలు ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభిం చడం సంతోషంగా ఉందని అన్నారు. సామాన్యులు, శ్రమ జీవులకు

2లో

## జిల్లా స్థాయి టేబుల్ టెన్నీస్ విజేతగా యస్.బి.ఐ.టి. విద్యార్థి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం జిల్లా స్థాయి టేబుల్ టెన్నీస్ పోటీలలో తమ కళాశాలకు చెందిన ఎం.బి.ఏ., మొదటి సంవత్సర విద్యార్థి రెడ్డి సాయి శివ ప్రథమ స్థానంలో నిలిచాడని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన పోటీలలో జిల్లాకు చెందిన వివిధ ప్రాంతాల నుండి సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొనగా సాయిశివ మొదటి స్థానంలో నిలవడం

3లో

## విజయ ఇంజనీరింగ్ కళాశాలతో

# కంపెనీల ఒప్పందం...

### -అవకాశాలు అందిపుచ్చుకోవాలి..కవిత

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని తనికెళ్ళ సమీపంలో గల విజయ ఇంజనీరింగ్ కళాశాల తో వివిధ కంపెనీల మధ్య ఎం ఓ యు అవగాహన ఒప్పందం

3లో



# రైతాంగాన్ని అవమానపరచవద్దు మంత్రి తుమ్మల



**సూర్య ప్రతినిధి ఖమ్మం**

తెలంగాణ బిజేపి అధ్యక్షుడు రామచంద్ర రావు మేథావి కావొచ్చు కానీ రైతాంగాన్ని అవమాన పరచొద్దు.కర్రు కాల్చి వాత పెట్టినా బీ.ఆర్.ఎస్ బుద్ధి మారలేదు ఖమ్మంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూపదేళ్ల పాలనలో ఏనాడు బీ.ఆర్.ఎస్ రైతు కష్టాలు పట్టించు కోలేదుదేశ ప్రధాని మోదీ పత్తి కొనుగోళ్లు జరపాలని ప్రకటనలు చేస్తారు మరోపక్క సీసీఐ నిబంధనలు పెట్టీ రైతులని ఇబ్బందులు పెడుతున్నారు బీ.ఆర్.ఎస్ పెద్దలు తమ ఇంట్లో కుంపటి రాష్ట్రం అంతా పెట్టొద్దు రైతులను రెచ్చగొట్టి ప్రభుత్వాన్ని బదనం చేయాలని బీ.ఆర్.ఎస్ కుట్రలు మీ ఇంటి ఆడబిడ్డ అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పండి కొనుగోళ్లు మొదలయ్యాక కపాస్ కిసాన్ యాప్ పెట్టారు మొంథా తుఫాన్ ప్రభావంతో పత్తి తేమ శాతం విషయంలో సడలింపుకు విజ్ఞప్తి చేశాంజిన్నింగ్ మిల్లులు సమ్మె చేయడానికి కేంద్ర

3లో

# జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు..

-అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరణ..

-మద్యం మత్తులో పట్టుబడిన వారిపై కేసులు నమోదు..

-రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు..

5లో



సూర్య
గురువారం 20 నవంబర్ 2025

# కోటి మంది మహిళలకు రెండు దఫాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ....

### -సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి



కలిసి జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భారతరత్న దేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. మహిళలకు సోదరుడిగా పుట్టింటి నుంచి సారె అందిస్తున్నట్లు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. గ్రామం నుంచి జిల్లా మహిళా సమాఖ్య వరకు ఎటువంటి డ్రెస్ కోడ్ లేని కారణంగా వారికి గుర్తింపు లేకుండా పోయిందని, గత ప్రభుత్వ హయాంలో మహిళలకు ప్రాధాన్యం కల్పించకపోవడం, వడ్డీ లేని రుణాల పంపిణీలో నిర్లక్ష్యం వహించారని అన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని, మండల కేంద్రాలలో స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి చీరల పంపిణీ చేయాలని అన్నారు. మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి పేరుతో ఈ కార్యక్రమం అమలు చేయాలని అన్నారు. మహిళా సంఘాలకు 27 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందించిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు బస్సులకు యజమానులుగా చేసేందుకు కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టే బాధ్యత కూడా మహిళా సంఘాలకు అప్పగించామని అన్నారు.554 కోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మహిళా సంఘాలతో చేపట్టామని అన్నారు. పెట్రోల్ బంక్, సోలార్ పవర్ ప్లాంట్ వంటి అనేక ఆదాయ మార్గాలు మహిళలకు చేర్చాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. శిల్పారామం దగ్గర మహిళా సంఘాల ఉత్పత్తులను విక్రయించేందుకు 150 షాపులను ఇందిరా మహిళా శక్తి బజారు పేరిట ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మహిళా సంఘాల ఉత్పత్తులను ఆన్ లైన్ ద్వారా విక్రయించేందుకు అమెజాన్ సంస్థతో చర్చలు జరుపుతున్నామని, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు గుర్తింపు తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. చీరల పంపిణీ సమయంలో ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా ప్రతి మహిళ ఫోటో, ఆధార్ కార్డు వివరాలు సేకరించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో 18 సంవత్సరాలు వయస్సు నిండిన 65 లక్షల మంది మహిళలకు మొదటి విడతగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని, వచ్చే సంవత్సరం మార్చి 1 నుంచి మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాలలో 35 లక్షల చీరల పంపిణీ జరుగుతుందని అన్నారు. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు పక్కా కార్యాచరణతో గ్రామీణ ప్రాంతాలలో చీరల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. పారదర్శకంగా చీరల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని, ఎక్కడ ఎటువంటి వివాదాలకు ఆస్కారం లేకుండా విజయవంతంగా చీరల పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులకే కాకుండా రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు ఉన్న 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీర పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టినట్లు అన్నారు. గత పాలకులు నిర్లక్ష్యం చేసిన వడ్డీలేని రుణాల కార్యక్రమాన్ని ప్రజా ప్రభుత్వం పున:రుద్ధరించిందని అన్నారు.మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు వారికి పెట్రోల్ బంక్, ఆర్టీసీకి బస్సులు అద్దెకు ఇవ్వడం, సోలార్ పవర్ ప్లాంట్ వంటి వివిధ వ్యాపారాల స్థాపనకు ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేసిందని అన్నారు. లిగ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క ) మాట్లాడుతూ దేశానికి ప్రధాన మంత్రిగా అద్భుతంగా పరిపాలించిన మహా నాయకురాలు ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె స్ఫూర్తితో మహిళలంతా ఎదగాలని ఆకాంక్షిస్తూ సీఎం రేవంత్ రెడ్డి




ఇందిరా మహిళా శక్తి సంఘాల సభ్యులకు చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టారని అన్నారు.సెర్ప్ అనే సంస్థ ద్వారా పేదరికం నిర్మూలనకు కృషి చేస్తుందని, ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల వద్దకు వెళ్లే అవసరం లేకుండా మహిళా సంఘాలకు నేడు 20 లక్షల రూపాయల వరకు బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో 27 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించామని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, మున్సిపల్ కమీషనర్లు, ఏపిఎం లు, మండల సమాఖ్య అధ్యక్షులు, కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆకాశమే హద్దుగా ఎదిగేందుకు మహిళలకు ప్రభుత్వ తోడ్పాటు.....

మొదటిపేజీ తరువాయి



మేలు చేస్తూ ఇందిరా గాంధీ పరిపాలన పద్ధతుల్లో అనేక సంస్కరణలు అమలు చేశారని, ఇందిరమ్మ పాలన అంటే పేద ప్రజల పాలన అనే కీర్తి సంపాదించుకున్నారని మంత్రి తెలిపారు. ఆర్థికపరమైన సమస్యలు ఉన్నప్పటికి మహిళా సంక్షేమానికి కట్టుబడి అనేక కార్యక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని మహిళలకు పుట్టింటి నుంచి అందించే సారె లాగా భావిస్తూ ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. మహిళా సంఘాల్లోని వారికి ప్రత్యేకంగా గుర్తింపు లభించే విధంగా మహిళలకు ఇష్టమైన డిజైన్ తో కూడిన చీరను పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళలు ఆకాశమే హద్దుగా ఎదగాలని లక్ష్యంతో నీలం రంగు చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించామని అన్నారు. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకు, సోలార్ విద్యుత్ ప్లాంట్ వంటి అనేక రంగాలలో మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని అన్నారు. సిరిసిల్లలోని చేనేత కార్మికులు తయారు చేసిన ఇందిరమ్మ చీరలను నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు మొదటి విడత గ్రామీణ ప్రాంతాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. కులగణన సర్వే ప్రకారం వచ్చిన సమాచారంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర పంపిణీ చేయాలని మంత్రి అన్నారు. మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు పాఠశాల ఏక రూప దుస్తులు కుట్టే బాధ్యతలు అప్పగించడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నేడు ముఖ్యమంత్రి ప్రారంభించారని అన్నారు. ఖమ్మం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే లక్షా 27 వేల మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు మహిళా సంఘాల ద్వారా కుట్టించి, కోటి 27 లక్షల రూపాయల ఆదాయం పొందారని అన్నారు. ఖమ్మం జిల్లాలో 5.8 మెగా వాట్ల సామర్థ్యంతో 2 సోలార్ విద్యుత్ ప్లాంట్ లను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా మహిళా సంఘాలచే 35 కోట్లు ఖర్చు పెట్టి ప్రభుత్వ పాఠశాలలను బాగు చేసుకున్నామని అన్నారు. ప్రతి ఒక మహిళకు తప్పని సరిగా చీర అందుతుందని ఎటువంటి కంగారు పడాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా విజయవంతంగా చీరల పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లిమహిళా సంఘాల సభ్యులు మాట్లాడుతూ వడ్డీ లేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, షీ రాక్స్ సెంటర్, ట్రీ టీ స్టాల్స్, మహిళా మార్ట్ ఏర్పాటు వంటి అనేక మహిళా సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. పుట్టింటి చీర అందినట్లుగా ప్రభుత్వం నుంచి అందే ఇందిరమ్మ చీరను పరిగణించాలని అన్నారు. అనంతరం మంత్రి మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.




54 కోట్ల 13 లక్షల బ్యాంక్ లింకేజీ రుణాల చెక్కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం నగర కార్పొరేటర్లు, డీఆర్డీఓ సన్యాసయ్య, డి.డబ్ల్యు.ఓ. రాంగోపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, ఖమ్మం ఆర్డీఓ







నరసింహా రావు, పంచాయతీ రాజ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ ఇ ఇ లు పుష్పలత, మండల తహసీల్దార్ శ్వేత, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విజయ ఇంజనీరింగ్ కళాశాలతో కంపెనీల ఒప్పందం...

మొదటిపేజీ తరువాయి

కుదిరింది.నావేషన్ లెర్నింగ్స్ ప్రై..లి కంపెనీకు సంబంధించిన సీఈఓ స్వాతి రిషిత, మై పార్క్ అకాడమీ సీఈవో కవిత పారుపల్లి ఎర్ర ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ పారుపల్లి విజయలక్ష్మి పాల్గొని అవగాహన ఒప్పందం యొక్క ఎం ఓ యు ఉద్దేశ్యం, ప్రయోజనాలు సంబంధించిన వాటిపై వివరించారు.

ఈ ఒప్పందవల్ల విద్యార్థిని విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను పెంచేందుకు క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్, ఇండస్ట్రీ ప్లేస్మెంట్ డ్రైవ్స్, స్కిల్స్ డెవలప్మెంట్ వర్క్ షాప్ లు,ప్రాజెక్టు బేస్డ్ లెర్నింగ్ ప్రోగ్రాములు,హ్యాకథనలు మెంటల్ షిప్ ఈవెం ట్స్, స్టూడెంట్ కమిటీ బిల్డింగ్ కార్యక్రమాలు,ఇండస్ట్రీ ఎక్స్పోజర్స్ వంటి అంశాల లో సమన్వయంతో పనిచేయాలని మూడు సంస్థలు ఒకరినొకరు అంగీకరించుకొన్నది. ఈ సందర్భంగా కళాశాలలో నేవేషన్స్ ఓపెనింగ్ నిక్ కార్యక్రమాన్ని నిర్వహించి ఇందులో భాగంగా పలు కంపెనీలకు సంబంధించిన సీఈఓ స్వాతి రిషిత విద్యార్థులకు ఫీచర్ ఎడ్యుకేషన్, వెడ్డింగ్ అకాడమిక్ ఇండస్ట్రీ గాప్స్, న్యూ లెర్నింగ్ మోడల్స్ వాటిపై అవగాహన చేస్తూ అంతేకాకుండా ఫ్యూచర్ ఎంప్లాయిబిలిటీ గురించి వివరించారు. కవిత పారుపల్లి ఎర్ర మాట్లాడుతూ కేవలం పరీక్షలకే కాకుండా ఇండస్ట్రీకి పూర్తిస్థాయిలో సిద్ధమవ్వడమే మా లక్ష్యంమని, మీలో ఉన్న సృజనాత్మకతతో పాటు ఇప్పుడున్న పాస్టు జనరేషన్ లో అవకాశాలను అందుపుచ్చుకునేందుకు తయారవ్వాలని ఆమె అన్నారు.అంతేకాకుండా జాబు ఓరియంటెడ్ ట్రైనింగ్ మాకు ఇంటర్వ్యూస్ ఎంటర్నిషిప్ వంటి అంశాలు విద్యార్థులకు మరింత ఉపయోగపడతాయని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు.

పారుపల్లి విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఈ అవగాహన ఒప్పందం చాలా సహకారం మని కళాశాల తరపున ఇలాంటి సృజనాత్మకత ప్రయోజనకరమైన భాగ స్వామ్యులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని విద్యార్థుల భవిష్యత్తు మా కళా శాల ప్రథమ ధ్యాయమని అన్నారు. కార్యక్రమంలో లోకేష్ అరుక`ల,సీఈఓ ఆఫ్ గ్రాస్ డిజిటల్ మార్కెటింగ్ సోషల్ ఎఫెక్ట్ కన్సల్టెంట్ డాక్ట ర్ ప్రీతి అడుసుమిల్లి కాస్మోటాలజిస్ట్ , కళాశాల సిబ్బంది ప్రిన్సిపాల్, ప్లేస్మెంట్ డైరెక్టర్ అయోష తరణం పాల్గొని విజయవంతం చేశారు.

# పోలు శంకర్ మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన

**-తోట రామారావు**



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 47వ డివిజన్ బొక్కల గడ్డ ప్రాంతం నివాసితుడైనపోలు శంకర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం ఉదయం వారి ఇంటి వద్ద మృతి చెందారు. ఆయన మరణ వార్త తెలిసిన BRS నాయకులు తోటరామారావు వారి ఇంటికి వెళ్లి తనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ తను నాతో అత్యంత ఆత్మీయ మిత్రుడుగా ఉండేవాడని అటువంటి మిత్రుడు మృతి చెందటం చాలా బాధాకరమైనదని కన్నీటి పర్యంతమై ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి రోదిస్తున్న కుటుంబ సభ్యులను ఓదార్చి వారిలో మనో ధైర్యాన్ని కల్పిస్తూ మృతుని పార్థివ దేహం పై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. తదనంతరం కుటుంబ సభ్యులకు తన వంతు బాధ్యతగా దహన సంస్కరణ నిమిత్తం 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు.పార్థివదేహానికి నివాళులర్పించిన వారిలో తోట రమేష్, ఈగ తిరుపతి రెడ్డి, శివ, ఈగ ఉపేందర్ రెడ్డి, చిక్కుడు శంకర్, వీరేందర్, మధు, రవీందర్, కృష్ణ, మహేష్, గోపాల్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్‌లో ప్రసవాల సంఖ్యను పెంచాలి

**-పీహెచ్సీ ని చెరువుమాధారం తరలింపు కు చర్యలు**

**-ఆసుపత్రి ని ఆకస్మింగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శ్రీజ**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రసవాల సంఖ్య ను పెంచాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ సూచించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్ మొత్తం కలియతిరిగారు.రోగుల ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ల్యాబ్, కాన్పుల గది,ఆపరేషన్ లు చేసే గదులను పరిశీలించారు. చెరువుమాధారం లోని పల్లె దవాఖాను ను పరిశీలించారు.పీహెచ్సీ ఏర్పాటు కు అవసరమైన చర్యలు గురించి చర్చించారు.అనంతరం సీహెచ్సీ లో వైద్యాధికారులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ప్రభుత్వ హాస్పిటల్ ప్రసవాల సంఖ్య ను పెంచేందుకు అవసరమైన సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అందుకు అవసరమైన వాటిని వెంటనే అంచనాలు వేయాలని పంచాయతీరాజ్ అధికారులు ఆదేశించారు. సిహెచ్సి కి రోగుల సంఖ్య ఎక్కువ అవుతున్నందున నేలకొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును చెరువు మాదారం కు తరలించాలని ఆదేశించారు. చెరువు మాదారం పల్లె దవాఖానలో ఏర్పాటు చేయనున్న పిహెచ్సికి కనీస సౌకర్యాలు కల్పించేందుకు 10 లక్షలతో అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ నెలాఖరులోపు పిహెచ్సి ని చెరువు మాదారం పంపించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రసవాలు పెంచేందుకు వైద్యాధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. హాస్పటల్లో సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. నేలకొండపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వాటికోసం అంచనాలు సిద్ధం చేయాలని పి.ఆర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆస్పటల్ ఆక్రమణకు గురైందని విలువైన స్థలమును స్వాధీనం చేసుకోవాలని సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్ వినతిపత్రం అందించారు. తమకు పెండింగు వేతనాలు అందించాలని స్వీపర్లు వినతిపత్రం అందించారు. వివిధ సమస్యలపై స్థానిక కాంగ్రెస్ నాయకురాలు మామిడి సుభద్ర వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కే రాజశేఖర్,ఎంపీడీవో ఎం యర్రయ్య,మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ, పంచాయతీరాజ్ డిఈఈ వంశీ,ఏఈ ప్రసాద్, వైద్య అధికారులు డాక్టర్ మంగళ, కే రాజేష్,శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ విజేతగా యస్.బి.ఐ.టి. విద్యార్థి

మొదటిపేజీ తరువాయి

తమ కళాశాలకు గర్వకారణమని తెలిపారు. ఈ నెల చివరి వారంలో రాష్ట్ర స్థాయి, డిసెంబరు నెల మొదటి వారంలో జాతీయ స్థాయి పోటీలలో కూడా ప్రతిభను కనబరచాలని ఆశించారు. ఈ సందర్భంగా విజేత సాయిశివను కళాశాల యాజమాన్యం అభినందించి సత్కరించారు.విద్యతో పాటు తమ కళాశాల విద్యార్థులకు క్రీడలపై ప్రత్యేక శిక్షణను అందిస్తూ ప్రోత్సహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. మొదటి సంవత్సరం నుండే క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల పట్ల మక్కువ ఉన్న విద్యార్థులను గుర్తించి, వారి నైపుణ్యాలకు అనుగుణంగా కావలసిన వనరులను యాజమాన్యం తరుపున అందించి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నిరంతరం కేవలం విద్య పట్లనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు వారి మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఇష్టాయిష్టాలను గ్రహించి వారిలో దాగి ఉన్న కళలను ప్రోత్సహించాలని తద్వారా భవిష్యత్తులో జాతీయ స్థాయి క్రీడాకా రులను అందించగలరని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా॥ జె. రవీంద్రబాబు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని అవమానపరచవద్దు మంత్రి తుమ్మల

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం వైఖరి కారణందేశంలో ఎక్కడా లేని విధంగా ఎం ఎస్. పీ కి పంటలు కొనే రాష్ట్రం తెలంగాణ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని ఎన్నికల ప్రచారంలో వాగ్దానంసీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశంలో ఎక్కడ లేని విధంగా రుణమాఫీ చేసిన దమ్మున్న ప్రభుత్వంలక్షా ఆరు వేల కోట్లు ఒక్క సంవత్సరం లోనే రైతులు కోసం ఖర్చు పెట్టాందేశం మొత్తం 70 వేల కోట్లు రుణమాఫీ మన్మోహన్ సింగ్ పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది యూరియా సరఫరాలో సాకులు చెప్పి రైతులని బజారులో నిలబెట్టిన బిజెపి శ్రీరంగ నీతులు ఎందుకుతేమ ఇరవై శాతం వరకు ఉన్నా పత్తి కొనుగోలు చేయాలని సీసీఐ సిఎండి కి ప్రభుత్వం పక్షాన గట్టిగా చెప్పాం ఎకరాకు 7 క్వింటాలు పత్తి నిబంధన ఎత్తి వేయాలని సీసీఐ సిఎండి కి స్పష్టం చేశాందేశ ప్రధాని ఎంత పత్తి ఉన్నా కొనాలంటారు సీసీఐ మాత్రం ఎకరాకు 7 క్వింటాలు మాత్రమే కొంటామని నిబంధన పెట్టారుప్రతి ఏడాది లక్షా యాభై వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తెలంగాణ లో పండిస్తారు.ధాన్యం కొనుగోలు లో తెలంగాణ పట్ల కేంద్రం సవతి తల్లి ప్రేమపామాయిల్ ఇంపోర్ట్ టాక్స్ తగ్గించారుపత్తి దిగుమతి సుంకం ఎత్తి వేశారు.యూరియా సరఫరా లోపత్తి కొనుగోళ్లలో కేంద్రం తప్పిదానికి రేవంత్ ప్రభుత్వం పై బీ.ఆర్.ఎస్ విమర్శలు ప్రజలు గమనిస్తున్నారు సీసీఐ నిబంధనలు మార్చి పత్తి రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం బీ.ఆర్.ఎస్ బీజేపీ పార్టీలు రైతులు ముసుగులో చేస్తున్న రాజకీయం దిగజారుడుగా ఉంది యావత్ దేశంలో ఎక్కడా లేని విధంగా రుణమాఫీ రైతు భరోసా పథకంతో తెలంగాణ లో రైతు రాజ్యం

# నాట్య విపంచి పురస్కారం సాధించిన త్రివేణి విద్యార్థులు



**ఖమ్మం (సూర్య బ్యూరో):** శ్రీ డాన్స్ అకాడమీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన బాల్య నాట్యోత్సవం -25 లో ఖమ్మం త్రివేణి పాఠశాల 9వ తరగతికి చెందిన హేమశ్రీ లేఖ మరియు 7వ తరగతికి చెందిన హరిణి కీర్తి, నాట్య విపంచి పురస్కారం సాధించారు. కార్యక్రమం అనంతరం జరిగిన కార్యక్రమంలో హేమశ్రీ లేఖని మరియు హరిణి కీర్తిని, ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ చూపటానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని, ఆ మార్గంలోనే విద్య ప్రణాళిక రచించబడిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# విద్యుత్ వినియోగ దారుల ప్రతీ సమస్యను పరిష్కరిస్తా

### -విద్యుత్ లోకల్ కోర్టు ఫోరం చైర్మన్ ఎన్.వి వేణుగోపాలచారి వెల్లడి



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ నవంబర్ 19 :**

కల్లూరు పెనుబల్లి సబ్డేషన్ మండల పరిధి పెద్దకోరుకొండి విద్యుత్ సబ్ స్టేషన్ నందు బుధవారం విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఫోరం చైర్మన్ ఎన్.వి వేణుగోపాలచారి అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెనుబల్లి కల్లూరు మండల పరిధిలో గల పెద్దకోరుకొండి విద్యుత్ వినియోగదారులు పాల్గొని చైర్మన్ ఎన్ వి వేణుగోపాలచారి దృష్టికి విద్యుత్ సమస్యలు తీసుకు వెళ్లారు అందులో భాగంగా ఎన్ వి వేణుగోపాలచారి మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల ప్రతి సమస్యను ఆయన దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని వారు తెలిపారు విద్యుత్ వినియోగదారులు ప్రతీ సమస్యను కూడా విద్యుత్ అధికారులు దృష్టికి తీసుకువెళ్లాలని అంతేకాకుండా అట్టి సమస్యలను ప్రతి విద్యుత్ అధికారులు వేణు వెంటనే విద్యుత్ వినియోగదారులకు స్పందించి వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆయన సూచించారు అనంతరం తెలగవరం గ్రామంలో గృహాలు మీద నుండి వెళుతున్న 11 కెవి లైను రోడ్డు ప్రక్కకు మార్చాలని ఆయనకు వారు వినతి పత్రాన్ని కూడా అందజేశారు పెనుబల్లి మండలం లింగగూడెం గ్రామంలో విద్యుత్ పోల్స్ మీద తీగలు వేలాడుతూ ఉన్నాయని అట్టి విద్యుత్ తీగలను సరిచేసి ప్రజలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చేయాలని వారు సూచించారు అలానే కాకుండా లింగాల గ్రామానికి చెందిన మద్దినేని శ్రీనివాసరావు విద్యుత్ బకాయిని సరిచేయాలని కూడా వారికి విన్నవించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యుత్ టెక్ సభ్యులు కె రమేష్ దేవేందర్ విద్యుత్ అధికారులు డిఇ రాములు (సత్తుపల్లి) ఎస్ఏఓ శ్రీధర్ (ఖమ్మం) ఏడిఈ యన్ సతీష్ పెద్దకోరుకొండి కల్లూరు పెనుబల్లి లంకపల్లి విద్యుత్ సబ్ ఇంజనీర్లు వివిధ విద్యుత్ సబ్ స్టేషన్స్ పరిధిలో గల విద్యుత్ సిబ్బంది విద్యుత్ వినియోగదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు..

### -అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరణ..

### -మద్యం మత్తులో పట్టుబడిన వారిపై కేసులు నమోదు..







**ఖమ్మం (సూర్య బ్యూరో):** రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు.. రాత్రివేళలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి పోలీసులు ఎక్కడికక్కడ మోహరించి డ్రంకన్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు చేపట్టారు.అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరించారు. మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులను న్యాయస్థానంలో జైలు శిక్ష, జరిమానాలు విధించేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు.జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టారు.జాతీయ రహదారులపై నియంత్రణ లేని నిర్లక్ష్యమైన రాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, మద్యం మత్తులో డ్రైవ్, త్రిబుల్ రైడింగ్ చేయడం ద్వారానే ద్విచక్ర వాహనదారులు ఎక్కువ సంఖ్యలో ప్రమాదానికి గురై మరణిస్తున్నారని నివేదికలు చెపుతున్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు ఖచ్చితంగా డ్రంకెన్ – డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్లు ధరించని వాహనదారులుపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రమాదల సంఖ్య తగ్గించవచ్చని పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అదేశించారు. ముఖ్యంగా మద్యం మాత్తులో రోడ్లపైకి వస్తున్న కొందరు వాహనదారులు, ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని, ఈ క్రమంలోనే ఇలాంటి వారిపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అదేశించారు.ఎక్కడైనా వాహనం బ్రేక్డౌన్ అయిన అప్పుడు పక్కన రాళ్లు చెట్టుకొమ్మలు పెడుతున్నారని, రాత్రి సమయాలలో అవి కనపడక ఆగి ఉన్న వాహనాలను ఢీకోట్టడం జరుగుతోందని, దానివల్ల కూడా ప్రమాదాల తీవ్రత పెరుగుతోంది అన్నారు..

# గంజాయి కేసులో ఇద్దరికి 20 ఏండ్ల జైలు శిక్ష....

### -ఒక్కొక్కరికి లక్ష జరిమానా,-మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు తీర్పు

### -ప్రాసిక్యూషన్ కు సహకరించిన అధికారులను అభినంధిచిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):** గంజాయి తరలిస్తూ పట్టుబడిన ఇద్దరికి 20 ఏండ్ల చొప్పున కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి లక్ష చొప్పునజరిమాన విధిస్తూ.. మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి కె. ఉమాదేవి తీర్పు వెల్లడించారు.ప్రాసిక్యూషన్ కు సహకరించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్...ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. జల్సాలకు అలవాటు పడి, అక్రమార్జన కోసం సీలేరు నుండి తీసుకొచ్చిన గంజాయి కొణిజర్ల మండలం, గద్దలగూడెం గ్రామ శివారులోని పొలాలలో నిలువచేసి 2020 డిసెంబర్ 4 న సుమారు 50 కేజీల గంజాయిని ఇతర ప్రాంతాలకు ఆటోలో తరలిస్తున్న క్రమంలో కొణిజర్ల పోలీసులకు ఇద్దరు నిందుతులు 1) తమ్మిశెట్టి ఆనంద్ 29సం, (తల్లాడ గ్రామం గద్దలగూడెం, కొణిజర్ల మండలం.) 2) గుగులోతు బావసింగ్ ఏ శంకర్ (కొమ్ముగూడెం గ్రామం జూలూరుపాడ్ మండలం) పట్టుపడ్డారు. కొణిజర్ల పోలీస్ స్టేషన్ లో NDPS act, 1985 చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు సమగ్ర దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. పరిశీలించిన న్యాయమూర్తి.. నిందితులపై మోపిన అభియోగం రుజువు కావటంతో పైవిధంగా తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ కు సహకరించిన విచారణ అధికారలు అప్పటి ఇన్స్పెక్టర్ వసంత కుమార్, ప్రస్తుత ఇన్స్పెక్టర్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ,జె. శరత్ కుమార్ రెడ్డి, ఎస్సై మొగిలి, కోర్టు కానిస్టేబుల్ రామారావు, కోర్టు లైజనింగ్ కె.శ్రీకాంత్ (%SI%)) హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున రావు, శ్రీనివాస్,నాగేశ్వరారావు, హెూంగార్డ్ ఆఫీసర్ ఎండీ.ఆయూబ్ ప్రాసిక్యూషన్ కు సహకరించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్...

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు

### తెలియజేసిన డాక్టర్ మట్టా...



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక గాంధీనగర్ రోడ్ నెంబర్ 3 లో షేక్ రేష్మ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేసినరు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏ ఎమ్ సీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, మాజీ కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు,సీనియర్ నాయకులు కమల్ పాషా, ఐ శ్రీను, సామెలు, జీవన్, గాంధీనగర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్, సత్తుపల్లి పట్టణం, మండలం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.....

# రజక సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

రజక వనభోజన సమ రాధన కార్యక్రమాన్ని పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో బుధవారం వనభోజన మహెూత్సవానికి ముఖ్య అతిధులుగా ఖమ్మం జిల్లా బీసీ అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస రావు, తెలంగాణ రాష్ట్ర రజక సంఘ అధ్యక్షురాలు హాజరైయ్యారు. వివిధ గ్రామ పంచాయతీ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పాడులోని యడవల్లి సుబ్బారావు, పడగల మధు ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్ర పటానికి నివాళులర్పించారు. రజక సోదరులు కుటుంబ సమేతంగా హాజరై ఆటపాటలతో అలరించి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల రజక సంఘం అధ్యక్షులు పంతంగి వెంకటేశ్వరావు, బోగి మోహనరావు పాల్గొన్నారు.

# ఛాంబర్ కు మొదటిసారి పోటీ చేసి అత్యధిక ఓట్లు కైవసం చేసుకున్న రాయపూడి రవి కి అభినందనల వెల్లువ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలలో సెంట్రల్ ఈసీ అభ్యర్థి రాయపూర్ రవికుమార్ అత్యధిక ఓట్లు సాధించి విజయం సాధించడం పట్ల పట్టణ ప్రముఖులు ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ , గౌరవాధ్యక్షులు గోళ్ళ రాధాకృష్ణమూర్తి , సహచర పాలకవర్గం రాయపూడి జయరాం , మా శెట్టి వరప్రసాద్ , వుటూరి లక్ష్మీనరసింహారావు , గుంటుపల్లి దివాకర్ గుప్తా , కూర శ్రీనివాస్ , ఎడమ కంటి రామారావు , బుర్లె పుల్లారావు , కొదమూరు మల్లికార్జునరావు , రాయపూడి బల రామ్మూర్తి , రాయపూడి వెంకట నరసింహారావు , రాయపూడి దుర్గాప్రసాద్ , కుమ్మరకుంటల శ్రీనివాస్ , పసుమర్తి సాంబశివరావు తదితర ఆర్యవైశ్య ప్రముఖులు శుభాకాంక్షలు అందజేశారు . ఈ సందర్భంగా రాయపూడి రవికుమార్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన మేళ్లచెరువు వెంకటేశ్వర రావు కు , సోమ నరసింహరావు కు , తల్లాడ రమేష్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు . అలాగే తనకు ఓటు వేసిన గౌరవ ఛాంబర్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు . వారి నమ్మకానికి తగ్గట్టుగా ఛాంబర్ కు సేవలు అందిస్తానని పేర్కొన్నారు .

# పినపాక ZPHS విద్యార్థి జాతీయ స్థాయి ప్రతిష్ఠాత్మక గౌరవం



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :-**

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,పినపాకలో గత విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తిచేసిన విద్యార్థి షేక్ ఆసిఫ్ “టాటా బిల్డ్ నేషన్” వ్యాసరచన పోటీలో వ్రాసిన వ్యాసం జాతీయ స్థాయిలో ఉత్తమ వ్యాసంగా ఎంపికైందనీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండా నరసింహారావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విశిష్ట గౌరవం తమ పాఠశాల ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి చేర్చిందనీ,ఈ పోటీ పరీక్షను సెప్టెంబర్ 2024లో టాటా సంస్థ ప్రతినిధుల ఆధ్వర్యంలో,పాఠశాల ఉపాధ్యాయుల సమగ్ర పర్యవేక్షణలో పాఠశాలలో నిర్వహించడం జరిగిందని,దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలో షేక్ ఆసిఫ్ అసాధారణ ప్రతిభను ప్రదర్శించి జాతీయ స్థాయి విజేతగా సంతోషకర విషయం అని ఆయన అన్నారు.విజేతకు భారత రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకం ప్రదానం చేపడుతుందని,ఈ కార్యక్రమానికి సంబంధిత డిల్లీ ప్రయాణ వ్యయాలను (విమాన ప్రయాణం సహా) టాటా కంపెనీ భరించ నుందనీ ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండా నరసింహా రావు,ఉపాధ్యాయులు షేక్ ఆసిఫ్ ను అభినందిస్తూ,భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.

# పత్తి వ్యాపారుల చిప్ మాయ

**-తూకంలో మోసం.. ఆరుగురు అరెస్ట్**

**-ఆరు టాటా ఏసీలు, ఆరు ఎలక్ట్రానిక్ కాటాలు స్వాధీనం**

**-అనుమతులు లేని 60 మంది వ్యాపారులు బైండోవర్**





**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :-**

తూకంలో మోసానికి పాల్పడుతున్న ఆరుగురు వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు.ఈ సంఘటన తల్లాడ మండలంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై ఎన్.వెంకటకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యాహ్నం సమయంలో పెట్రోలింగ్ చేస్తుండగా పత్తి వ్యాపారస్తులు టాటా ఏసీ లో వివిధ గ్రామాలకు వెళ్లి పత్తి కొనుగోలు చేసి తిరిగి వస్తుండగా వారిపై అనుమానంతో సోదాలు నిర్వహించారు.పత్తి కొనుగోలు చేస్తూ ఎలక్ట్రానిక్ కాటాలో రిమోట్తో పత్తి తుకాన్ని తక్కువగా చూపిస్తూ మోసం చేస్తున్న ఆరుగురు వ్యక్తులను అదుపులో తీసుకోవడం జరిగింది అని.. అలాగే వారి వద్దనున్న కాటా రిమోట్ సహాయంతో పత్తి తుకాన్ని మార్చొచ్చని ఇది 15 కేజీల నుంచి 20 కేజీలు వరకు తక్కువ చూపిస్తూ మోసానికి పాల్పడుతున్నారని వెల్లడించారు.వారి నుంచి ఆరు టాటా ఏసీ వాహనాలను వాటితోపాటు ఆరు ఎలక్ట్రానిక్ కాటాలను ఎస్ఐ వెంకటకృష్ణ స్వాధీనం పరుచుకున్నట్టు ఆయన తెలిపారు.అదేవిధంగా తల్లాడ మండలానికి చెందిన 60 మంది అనుమతులు లేని పత్తి వ్యాపారులపై బైండోవర్ కేసు నమోదు చేశామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.రైతులు ఎంతో కష్టపడి సాగుచేసిన పంటలను అమ్ముకునే ప్రయత్నంలో దళారులు అక్రమ పద్ధతిలో కాటాలలో మోసం చేస్తూ విపరీతంగా రైతులను నష్టపరుస్తున్నారని అలాంటి వ్యాపారులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా వారికి తెలియజేశారు.అదేవిధంగా లైసెన్సులు లేకుండా అక్రమంగా వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# పాత బకాయిలు వెంటనే చెల్లించాలి

**-మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో ధర్నా**



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ నవంబర్ 19 :**

మున్సిపాలిటీ కార్మికులు గత ఆరు నెలలుగా పాత బకాయిలు అందకనానా అవస్థలు పడుతున్నామని తమ వేతనాలను వెంటనే అందించాలని కోరుతూ బుధవారం మున్సిపాలిటీ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు గత ఆరు నెలలుగా వేతనాలు అందక కుటుంబాలు గడవడం కష్టంగా ఉందని వేతనాలను వెంటనే అందించి ఇబ్బందులను తొలగించాలని కోరారు. అసలే శ్రమదోపిడి వేతనాల కోసం ఇబ్బందులు తో ఆరు నెలలుగా అవస్థలు పడుతూ కుటుంబ భారం మోయలేకపోతున్నామని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నిత్యవసరాలు కొనుగోలు చేయలేక ఇబ్బందులు పడే సమయంలో ఆరు నెలలైనా వేతనాలను ప్రభుత్వం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు కోరారు. వేతనాలు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని దీనిపై వెంటనే స్పందించనిచో దశల వారి ఆందోళనకు సిద్ధమవుతున్నామని అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ సందీప్ కుమార్ కు, అందజేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు వేము రాంబాబు, పార్థసారథి , ఏఐటియుసి మండల నాయకులు దామాల దయాకర్ రావు తోపాటు మున్సిపాలిటీ కార్మికులు ఉపాధ్యక్షులు ఊడల కృష్ణ సహాయ కార్యదర్శి వజీర్మియా నాయకులు ప్రకాష్, సుధాకర్ ,చిన్న, మణికుమార్ తదితర మున్సిపాలిటీ కార్మికులు పాల్గొన్నారు. ప్రజా పక్షం న్యూస్ కల్లూరు.

# దేశాభివృద్ధిలో ఇందిరమ్మ సేవలు మరువలేనివి

**- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

**- క్యాంప్ కార్యాలయంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు**

**- పాలేరు, మధిర నియోజకవర్గ ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాల పంపిణీ**

**- కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో వేడుకలకు ఎంపీ హాజరు, పాత**

**-మున్సిపల్ కార్యాలయం వద్ద ఇందిరమ్మ విగ్రహానికి ఘన నివాళులు**

**-పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ బాలసాని, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి స్వర్ణ కుమారి, మాజీ ఏఎంసీ చైర్మన్లు మానుకొండ, మద్ది, కాంగ్రెస్ రాష్ట్ర నేత బొర్రా రాజా, జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ తదితరులు**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దేశాభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి.. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, మాజీ మార్కెట్ చైర్మన్లు మానుకొండ రాధా కిషోర్, మద్ది మల్లారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బొర్రా రాజశేఖర్, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అంతకుముందు కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో వేడుకలకు హాజరయ్యారు. నగరంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద గల ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా.. క్యాంపు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. తొలి మహిళా ప్రధానిగా ఎంతో ధైర్య సాహసాలతో పరిపాలన అందించారని, బ్యాంకుల జాతీయకరణ, పేదలకు ఇందిరమ్మ పక్కా ఇళు మంజూరు చేశారని తెలిపారు. ఇందిరమ్మ ఆశయాల స్ఫూర్తితో.. తెలంగాణలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పాలన అందిస్తోందని తెలిపారు. మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని వివరించారు. ఖమ్మం, మధిర నియోజకవర్గాల ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాల పంపిణీ ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని.. ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో మధిర, ఖమ్మం నియోజకవర్గాల పరిధిలోని ఆటో డ్రైవర్లకు ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో..: మాజీ కార్పొరేటర్లు దీపక్ చౌదరి, వడ్డే బోయిన నరసింహారావు, టీఏసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, మచ్చా రామారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బెల్లం శ్రీను, మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్, అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్, రాష్ట్ర ఓబీసీ సెల్ వైస్ చైర్ పర్సన్ హారికా నాయుడు, నాయకులు మద్ది వీరారెడ్డి, కిరణ్, కాంపాటి వెంకన్న, శ్రీ కళా రెడ్డి, మాజీద్ భాయ్, ఉమర్, గౌస్, కేకేసి జిల్లా అధ్యక్షులు సిహెచ్. విప్లవ కుమార్, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా దుర్గామల్లేశ్వర స్వామి వారికి అన్నాభిషేకం



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం ఆలయ అర్చకులు కశావఝుల నరసింహ మూర్తి ఆధ్వర్యంలో దుర్గా మల్లేశ్వర స్వామి వారికి వేదమంత్రాల మధ్య అన్నాభిషేకం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుండి స్వామివారి నిత్య అర్చనలు,పంచామృతాలతో, సర్వాంగాభిషేకము, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులు, దంపతుల చే వేద పండితులు గణపతి పూజ నిర్వహించి,స్వామివారికి ప్రత్యేకంగా వండిన అన్నము(వంటకాలు)తో అన్నాభిషేకం నిర్వహించారు.అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు సుమారు 2000 మందికి దాతల వితరణతో అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.ఆలయ కమిటీ సభ్యులు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి , కుటుంబ సభ్యులు సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ యన్నం పిచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్దమళ్ళ మోహన్ రావు,మాజీ సొసైటీ చైర్మన్ యన్నం సత్యనారాయణరెడ్డి,వేద పండితులు కశావఝుల చంద్రశేఖర్,నరసింహ మూర్తి,గ్రామ పెద్దలు బొగ్గుల





వీరారెడ్డి,బాణాల శ్రీనివాసరావు,ఎదురు కృష్ణారెడ్డి,బండి వెంకటేశ్వరావు,శాగం లక్ష్మి కుమార్ రెడ్డి, తల్లపురెడ్డి నంది రెడ్డి, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, తాళ్లూరి నాగరాజు, గూడూరు సత్య నారాయణ రెడ్డి,,లక్ష్మణ్, దాసరి మోక్షం,మిద్దె వెంకటేశ్వర్లు,పెద్దమళ్ళ రాంబాబు ,చేజర్ల మల్లికార్జున్, షేక్ బాషా,గుర్రాల నాగభూషణ్ రెడ్డి, యరమల ద్వారకానాథ్ రెడ్డి,కర్నాటి అనుదీప్ రెడ్డి, కాటూరి మణికంఠ,గ్రామ ప్రజలు,వివిధ గ్రామాల భక్తులు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రూ. 40 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

### -ఉభయ జిల్లాల్లో 125 మందికి లబ్ధి

ఖమ్మం (సూర్య బ్యూరో): ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు.. తన సిఫారసుతో మంజూరైన 125 సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. తద్వారా.. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల లబ్ధిదారులకు రూ.40లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని అన్నారు. అత్యవసర వైద్య చికిత్సల కోసం ఇప్పటికే అనేకమందికి ఎల్ ఓ సి లు మంజూరు చేసామని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ.. ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి లబ్ధి కలిగేలా కృషి చేస్తానని అభయ



మిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు మానుకొండ రాధాకిషోర్, మద్ది మల్లారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, పలువురు కార్పొరేటర్లు, ప్రజా సంఘాల బాధ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కులోన్మాదులను కఠినంగా శిక్షించాలి...

### -కేవీపీఎస్ డిమాండ్
### -రాజశేఖర్ కుటుంబానికి 50 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలి....

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్: ఖమ్మం రూరల్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని ఫరూక్ నగర్ మండలంలోని యల్లంపల్లి గ్రామంలో రాజశేఖర్ అనే దళితున్ని కుల పేరుతో హత్య చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ కేవీపీఎస్ ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ క్రాస్ రోడ్ లో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాపిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ.. .స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ళు అవుతున్న కులం పేరుతో దళితులను అత్యంత దారుణంగా పెట్రోలు పోసి సజీవ దహనం చేయటం హేయమైన చర్య అన్నారు. రాజశేఖర్ ను హత్య చేసిన దుండగులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.కేవీపీఎస్ జిల్లా నాయకులు కొమ్ము శ్రీను మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో 162 కుల దురహంకార హత్యలు జరిగాయని అన్నారు.2014 లో బిజెపి అధికారం చేపట్టాక ఈ 11 ఏళ్లల్లో దళితులపై దాడులు,హత్యలు, అత్యాచారాలు గణనీయంగా




పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు రక్షణ కరువైందని,దళితులను సమాజంలో చులకనగా చూడడమే కాకుండా అన్ని రకాలుగా శిక్షిస్తున్నారని తెలిపారు.రాజశేఖర్ హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు,పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ ధర్నాలో సంఘం రూరల్ మండల అధ్యక్ష,కార్యదర్శులు అరేంపుల ఉప్పలయ్య,పగిడిపల్లి వెంకట్రావు,నాయకులు తుమాటి వంశీ,వెలుతురు రామనాథం,కొలికపొంగు వెంకటనారాయణ,బాలరాజు,నందిపాటి లక్ష్మయ్య,గుర్రం మాధవరావు,వడ్లమూడి భాస్కర్,రమేష్, సైదులు,లక్ష్మణ్, ఏపూరి వరకుమార్,వెలుతురు పుల్లారావు,నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## చేగొమ్మ సొసైటీ చైర్మన్‌గా బడేటి శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరణ...



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్... మండలంలోని చేగొమ్మ సొసైటీ (పి. ఏ .సి .ఎస్) చైర్మెన్ గా బడేటి శ్రీనివాస్ రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు .ఈ సందర్భంగా పలువురు చైర్మన్ శ్రీనివాసరావుకు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రముఖులు, రైతులు, అభినందనలు తెలియజేశారు

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- భారత తొలి మహిళా ప్రధాని భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ తీసుకువచ్చిన సంస్కరణలను గురించి ఆయన వివరించారు. ఇందిరాగాంధీ గొప్ప నాయకత్వం లక్షణాలు కలిగి విప్లవాత్మకమైన నిర్ణయాలతో దేశాన్ని నడిపించారని అన్నారు. దేశంలో నెలకొన్న సంక్షోభాలను,సవాళ్లను ఆమె ఎంతో ధీరత్వంగా ఎదుర్కొని దేశాన్ని అన్ని రంగాల్లో ముందుండేలా నడిపించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు,శీలం.శ్రీనివాసరెడ్డి,కంచర్ల వెంకట నరసయ్య,షేక్ ఇస్మాయిల్, మల్లెల. లక్ష్మణరావు,పంబి సాంబశివరావు,భాషా, మొగిలి అప్పారావు, దేవరకొండ శ్రీను,బాణావత శ్రీను, దేవరకొండ యేసు,రవి,బాజీ, వెంకటరత్నం, భాస్కర్,పుల్లారెడ్డి, వెంకటరత్నం,జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## కాటేపల్లిని పరామర్శించిన ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి

కల్లూరు నవంబర్ 19 (సూర్య న్యూస్) అనారోగ్యంతో ఖమ్మం స్తంభాద్రి హాస్పటల్లో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్‌ను ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి బుధవారం పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసు కున్నారు. అండగా ఉంటా అధైర్య పడకని భరోసా ఇచ్చారు. డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా మహాసభ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వసుమర్తి చంద్రరావు, భాగం ప్రభాకర్ చౌదరి ,తక్కెళ్ళ పాటి దుర్గాప్రసాద్, మట్టూరు జనార్ధన్ ,ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పరామర్శించారు.





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 20 నవంబర్ 2025




## రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టాలి

- వీధి దీపాలు ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించాలి
- దుమ్ము నుండి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలి.
- అఖిలపక్ష పార్టీల డిమాండ్

12లో

## మాదక ద్రవ్యాలను నిర్మూలించాలి

అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)** జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ జిల్లాలో నమోదవుతున్న కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ, శాఖలవారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజల్లో అవగాహన పెంపు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల సమాజంపై పడుతున్న ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని, శాఖలు నిరంతర పర్యవేక్షణతో కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ శాఖ నిర్వహిస్తున్న చైతన్యం కార్యక్రమం ద్వారా యువతలో అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో దీనిని మరిన్ని గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలకు విస్తరించాల్సిన అవసరం ఉందని అన్నారు. మిగతా 8లో





## మున్సిపాలిటీలో బయటపడుతున్న అక్రమాలు



### పట్టపగలే వాహనాల్లో తరలింపు

- విలువైన వస్తువులను స్క్రాప్‌గా అమ్మకాలు
- పట్టించుకోని అధికారులు

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)** మణుగూరు మున్సిపాలిటీలో అక్రమాలు తారాస్థాయికి చేరుతున్నాయి.మున్సిపాలిటీ లోని విలువైన సామాన్లను స్క్రాప్ గా మార్చి అమ్మి సొమ్ముచేసుకున్నారు.పట్టపగలే మున్సిపల్ కార్యాలయంలో జేసీబీ ద్వారా ఐరన్ ను వ్యాన్ లోకి ఎక్కించారు. టెండర్ల ప్రక్రియ ద్వారా స్క్రాప్ ను వేలం వేయాల్సి ఉండగా..అసలు ఎవరికి చెప్పకుండా లక్షల రూపాయల విలువ చేసే మున్సిపాలిటీ వాహనాలను తుక్కు తుక్కుగా చేసి తరలించి అమ్ముకున్నారు. మూలనపడ్డ వాహనాలకు ఉండాల్సిన బ్యాటరీలు కొందరు మాయం చేస్తే మరికొందరు స్క్రాప్ పేరుతో నిబంధనలకు విరుద్ధంగా పాత మూడు చక్రాల సైకిళ్లను మాయం చేసి వాటిని కనిపించకుండా మాయం చేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మిగతా 8లో

## జూలూరుపాడులో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

### మద్దతు ధర లేక కుదేలవుతున్న పత్తి రైతులు

- ప్రభుత్వం పత్తికి రూ.10వేల మద్దతు ధర ప్రకటించాలి
- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర డిమాండ్
- జూలూరుపాడు ఉప మార్కెట్ ను సందర్శించిన రాజ్యసభ ఎంపీ



12లో



## సిపిఐ శతాబ్ది ఉత్సవ బస్సు జాత ముగింపు సభను జయప్రదం చేయండి

- 21న ఇల్లందులో ప్రవేశం
- 22 న భద్రాచలం లో ముగింపు
- వెయ్యి మందితో ర్యాలీ, బహిరంగ సభ
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా

11లో

# మున్సిపాలిటీలో బయటపడుతున్న అక్రమాలు

(మొదటిపేజీ తరువాయి)
రిపేరు వచ్చిన వాహనాల్లో బ్యాటరీలే కాదు అందులోని విలువైన సామాన్లు కూడా మాయ మౌతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. కొన్ని వాహనాలు టైర్లు పంచర్ అయినా కూడా వాటిని తిరిగి మరమ్మత్తులు చేసే సమయం లేకపోవడం పలు విమ ర్శలకు తావిస్తోంది. చిన్న చిన్న మరమ్మత్తులు చేస్తే పనిచేసే వాహ నాలను నిర్లక్ష్యంగా వదిలేసి తుప్పుపట్టి ఎందుకూ పనికిరా కుండా స్క్రాప్ దశకు చేరేలా చేసి అమ్ముకుంటున్నారని వినికిడి.ఓ ప్రభుత్వ కార్యాలయంలో పెద్దమొ త్తంలో మరమ్మత్తుల వాహనాలను పట్టపగలే ఒక వ్యానులో జేసీబీ సాయంతో లోడు చేసుకుని వెళ్లారంటే ఈ అక్రమాల్లో పాత్రధా రులు చాలామందే ఉన్నారని చెప్పొచ్చు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను అమ్ముకునే అధికారులు వారికి సహకరించే వారిపై ఉన్నతాధికా రులు చర్యలు చేపడితేనే మరిన్ని అక్రమాలు వెలుగుచూసే అవకాశం ఉందని చెప్పవచ్చు.

# మాదక ద్రవ్యాలను నిర్మూలించాలి

(మొదటిపేజీ తరువాయి)
యువతను మాదకద్రవ్యాల అలవాటు వైపు మళ్లకుండా ఆరోగ్యకరమైన దిశలో నడిపేం దుకు శని, ఆదివారాల్లో క్రీడా కార్యక్రమాలు, జుంబా డాన్స్, ట్రెక్కింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పాల్వం చలోని శ్రీనివాస గుట్టలో ప్రత్యేక ట్రెక్కింగ్ కార్యక్రమం చేపట్టి, అక్కడ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్లాన్ చేయాలని అధికారులను ఆదేశించారు.అటవీశాఖ ప్రజలకు ఆహ్లాదకర మైన వాతావరణం కల్పించడం కోసం వనవి హారాల్లో కుటుంబాలు, పిల్లలు ఉపయోగించే సౌకర్యాలను మరింత విస్తరించాలని కలెక్టర్ సూచించారు. అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు కనిపించిన వెంటనే సమాచారాన్ని పోలీ సులకు చేరవేసి తక్షణ చర్యలు నిర్ధారించాలని తెలిపారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి, వారికి అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించేందుకు డీ-అడిక్షన్ సెంటర్ల పనితీరును బలోపేతం చేయాలని సూచించారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపుల్లో ఔషధాల స్టాక్ వివరాలను ప్రతి నెల క్రమం తప్పకుండా తనిఖీ చేసి, అక్రమ విక్రయాలను అరికట్టాలని డ్రగ్ ఇన్స్పె క్టర్కు ఆదేశించారు. ఇంటర్ కళాశాలల్లో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థుల్లో మాదక ద్రవ్యాలపై చైతన్యం పెంచాలని సూచించారు. ఎవరైనా మాదకద్ర వ్యాలు వినియోగించిన లేదా సాగు చేపట్టిన, సరఫరా చేసిన ఆ వివరాలను 1908 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సమాచారం అందించాలని




సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, పోలీస్, అటవీశాఖ అధికారులు, డ్రగ్ కంట్రోల్ శాఖ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)**
మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ మాజీ మహిళా ప్రధాని ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకల కార్యక్ర మంలో భాగంగా పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ మరణించి నేటికీ 41 ఏండ్లు గడిచినా భారతజాతి గుండెల్లో ఎప్పటికీ సజీవంగా ఉంటారని, దేశానికి ఆ మహనీ యురాలు అందించిన సేవలను,కీ ర్తిని స్ఫూర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవ రెడ్డి, ఓరుగంటి రమేష్, కొండ బత్తుల ఉపేందర్, తూము పెద్ద రాఘవులు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

# ఇల్లందు సింగరేణి మనుగడకు ఫలించిన ఐఎన్టీయూసీ కృషి

- పూసపల్లి ప్రాజెక్ట్ త్వరలో ప్రారంభం కానుందని డైరెక్టర్ పీపీ స్పష్టీకరణ
- హర్షం వ్యక్తం చేసిన ఐఎన్టీయూసీ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జేవీ

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**
సింగరేణి ఇల్లందు ఏరియా జేకే5 పొడిగింపు పూసపల్లి ప్రాజెక్ట్ అతిత్వరలో ప్రారంభం కానుందని సింగరేణి ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ కే.వెంకటేశ్వర్లు ఇల్లందు ఏరియా పర్య టనలో స్పష్టం చేసిన సంగతి విధితమే. ఈ నేపథ్యంలో డైరెక్టర్ పీపీ ప్రకటనపై ఐఎన్టీ యూసీ ఇల్లందు ఏరియా రథసారధి జే.వెంక టేశ్వర్లు మిక్కిలి బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు. సింగరేణి ఇల్లందు ఏరియా ఉనికి ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో బొగ్గుకు పుట్టినిల్లయిన ఇల్లందును కాపాడుకునేందుకు సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు తన నేతృత్వంలోని ఇల్లందు ఏరియా ఐఎన్టీయూసీ విశేషంగా కృషి చేసిందని స్పష్టం చేశారు. ఇల్లందు పునర్వై భవం కోసం ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సింగరేణి సీఎండీ, సీఎంలను నాలుగు దఫాలుగా కలిసి




ఇల్లందు మనుగడను కాపాడాలని, పూసపల్లి ప్రాజెక్ట్ త్వరితగతిన ప్రారంభించాలని మెమొ రాండాలు అందిస్తూ కోరడం జరిగిందన్నారు. కార్మికులతో కలిసి మైన్స్, గనుల వద్ద, జీఎం కార్యాలయాల వద్ద భారీఎత్తున పలుమార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టామని ఏదేమైనా జనక్ ప్రసాద్ నేతృత్వంలోని ఐఎన్టీ యూసీ కృషి ఫలించిందని ఇందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కార్మికులకు ధైర్యాన్ని ఇస్తూ పూసపల్లి ప్రాజెక్ట్ ప్రారంభిం చేలా పోరాటాలు చేసి సాధిస్తామని తాము చెప్పిన ప్రకారం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా మని నేడు కార్మికులు ఎంతో ఆనందంగా ఉన్నారని త్వరలోనే పూసపల్లి ప్రాజెక్ట్ పనులకు సంబంధించి టెండర్లను పిలవడం జరుగుతుం దని కార్మికనేత జే.వెంకటేశ్వర్లు తెలియజే శారు. గుర్తింపు సంఘంగా ఉన్న ఏఐటీయూసీ ఇల్లందు ఉనికి కనుమరుగయ్యే పరిస్థితిలో కూడా చలనం లేకుండా ఉన్నదని కార్మికుల పక్షాన చేసింది శూన్యమని విమర్శించారు. కార్మిక సమస్యలు పరిష్కరించడంలో, కార్మికుల పక్షాన పోరాడటంలో గుర్తింపు సంఘంగా ఉన్న ఏఐటీయూసీ పూర్తిగా విఫల మైందని ఆరోపించారు. ఇల్లందు ఏరియా మనుగడ కోసం ఐఎన్టీయూసీ విశేషంగా కృషి చేసిందని దీనిఫలితంగానే నేడు సందిగ్ధంలో ఉన్న పూసపల్లి ప్రాజెక్ట్ అతిత్వరలో ప్రారంభం కానుందని తెలిపారు. దీనికోసం జనక్ ప్రసాద్ విశేషంగా కృషి చేశారని ఇందుకు కారణమైన సీఎం, డిప్యూటీ సీఎం, సీఎండీ బలరాం, స్థానిక ఎమ్మెల్యే కనకయ్యలకు తమ ఐఎన్టీ యూసీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజే స్తున్నామన్నారు. ఏదేమైనా అధికారంలో ఉన్న లేకున్నా నిత్యం కార్మికుల్లో ఉండేది తమ యూనియన్ మాత్రమేనని కార్మిక సమస్యల పరిష్కారం కోసం కార్మికుల పక్షాన ఐఎన్టీ యూసీ ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటుందని తమ యూనియన్ పనితీరు, పోరాటాలతో కార్మికులు సంతృప్తిగా ఉన్నారని కార్మికనేత జే.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

# గురుకులంలో తెలుగు బోధనకు ఆహ్వానం...

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో పిజిటి తెలుగు బోధనకు ఉపాధ్యాయుని ఆహ్వానం పలుకుతున్నట్లు ప్రిన్సిపాల్ టి బాలరాజు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 – 26 విద్యా సంవత్సరానికి గాను కళాశాలలో తాత్కాలిక పద్ధతిలో తెలుగు బోధించుటకు ఉపాధ్యాయుల ఉద్యోగం ఉన్నదని, ఆసక్తి గలవారు ఈనెల 21 శుక్రవారం గురుకులంలో 10:00 నుండి జరిగే డెమోలో నేరుగా హాజరై ప్రతిభను నిరూపించుకోగలరు. పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులని, అభ్యర్థుల అనుభవం కూడా పరిగణలోకి తీసుకోవడం జరుగు తుందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన అభ్యర్థులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

# రోడ్లు బాగు చేయండి సార్..

- ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన మండల బిఆర్ఎస్ నాయకులు



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
మండలంలోని పలు గ్రామాల్లో రోడ్లు బాగు చేయాలని మండల బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలోని సిబ్బంది కి బుధవారం మండల బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కొత్తూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు నియోజకవర్గ ఇన్చార్జ్ మెచ్చా నాగేశ్వర రావు , మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు ఆదేశానుసారం ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశామని, మండలంలోని పలు గ్రామాల్లో రోడ్లు గుంతలమయం అయిన మరమ్మతులకు నోచుకో వట్లేదని, ఆ రోడ్లు గుండా ప్రయాణం చేసే ప్రయాణికులు ఇబ్బందులకు గురి అవుతూ ప్రమాదాల బారిన పడుతున్నారని, మండల కేంద్రానికి ఇరువైపులా రోడ్లు గుంతలతో స్వాగతం పలుకుతున్నాయని, వెంటనే రోడ్లు మరమ్మతులు చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు. భారత రాంబాబు, పానుగంటి రాఘవులు , జంగాల ఉమామహేశ్వరరావు, చల్లా రాంబాబు, ఇనుప నూరు రాంబాబు, చల్లా రమేష్, లాకావత్ కృష్ణ, గుడిమెట్ల శ్రీకాంత్, ఓరుగటి హుస్సేన్, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.



## రహదారులు మరమ్మత్తులు చేపట్టాలి

- **ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన టిఆర్ఎస్ నాయకులు**

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)**
మండలంలో ప్రధాన రహదారుల తోపాటు అంతర్గత రోడ్ల మరమ్మ త్తులపై డిజిటల్ క్యాంపెయిన్ నిర్వ హించినప్పటికీ ప్రభుత్వంలో కదలిక రాకపోవడంతో బుధవారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ ఆధ్వర్యంలోమం డల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అశ్వాపురం మండల వ్యాప్తంగా దెబ్బతిన్న రోడ్లమరమ్మత్తులు తక్ష ణమేచేపట్టాలని డిమాండ్ చేసారు.ఈ మేరకు మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీఓ కార్యాల యలో సూపర్డెంట్ ఈశ్వర్ కు వినతిపత్రం అందజేయడం జరి గింది. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్, నాయకులు గద్దల రామ కృష్ణ, సున్నం రాంబాబు, శ్రీనివాస్, డాక్టర్ బాబు, చుంచు రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు మరమ్మత్తులు వెంటనే చేయాలి



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
మండల వ్యాప్తంగా ప్రధాన రహ దారులపై ఏర్పడిన గుంతలను వెంటనే మరమ్మత్తులు చేయాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చే సింది.ఈ క్రమంలో మండల అధ్యక్షులు పాయం నరసింహా రావు ఆధ్వర్యంలో బుధవారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్కె బాబా, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వేమూరి రాంబాబు,మండల నాయకులు లక్ష్మయ్య, ఆదాం, ఆరిఫ్, నాగేష్, బొమ్మెర నరసింహా రావు పాల్గొన్నారు.



## వెంకటాపురం రహదారి మరమ్మత్తులు

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
మండలపరిధిలోని లక్ష్మీపురం గ్రామం నుంచి వెంకటాపురం గ్రావెల్ రహదారి అధ్వానంగా మారడంతో రైతులు పండించిన ధాన్యం లోడు ఆళ్లపల్లి వెళ్లాలన్న రహదారి గుంతల మయంగా ఉండడంతో చేసేదేం లేక పోలీస్, గ్రామస్తుల సహకారంతో చేయి చేయి వేసుకొని సొంత ఖర్చులతో బుధవారం రహదారి మరమ్మత్తులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సోమేశ్వర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మత్తులు చేయించాలి

- **రహదారుల సమస్యలపై బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా**



**బూర్గంపాడు సూర్య ( మేజర్ న్యూస్)**
రహదారుల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాలు మేరకు బూర్గంపాడు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపి రెడ్డి రమణా రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో గుంతలు మయమైన ప్రధాన రహదారులు, లింక్ రోడ్డు లు మరమ్మత్తు లు చేయించాలని, మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ నుండీ ర్యాలీగా వెళ్లి నిరసన ధర్నా చేపట్టి బూర్గంపాడు మండల పరిషత్ అధికారి ఎంపీడీఓ జమలా రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరె డ్డి రమణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో, తీర్చటంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఆరు హామీలను పూర్తిగా అమలు చేయకుండానే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసగిస్తూ పరిపాలన సాగిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేడగం లక్షినారాయణ రెడ్డి, బండారు లక్ష్మి నారాయణ, పొడియం నరేంద్ర, బిఆర్ టియు నాయకులు సానికొమ్ము శంకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ భూపల్లి నరసింహారావు, మాజీ ఎంపీటీసీ జక్కం సర్వేశ్వరరావు,మాజీ వైస్ ఎంపీపీ బోరెం శ్రీనివాస్ రావు, సారపాక టౌన్ ప్రెసిడెంట్, కొంకంచి శ్రీను, బొ ల్లు సాంబ శివరావు, చల్లకోటి పూర్ణ,లక్ష్మి చైతన్య రెడ్డి, మాజీ ఏఎంసి డైరెక్టర్ బానోత్ శ్రీను, తుపాకుల రవి,సాధిక్ పాషా, ఆంజినేయులు, పాటి అశోక్,పంగి సురేష్, కర్రీ నాగేశ్వరావు, బొబ్బిలి, గుల్ మొహ్మద్, నిమ్మల వెంకటేశ్వర్లు, నీలోఫర్, అరుణ్ ప్రసాద్, దాసు, మాజీ ఎంపీటీసీ వెం కటరమన, కె.వెం కటేశ్వర్లు, షైక్ బికారి, తోకల నాగరాజు, శ్రీను, అశోక్, టిప్పు సుల్తాన్, రంజిత్, కోట జయ రాజు,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ స్పాంజ్ ఐరన్ ఇండియా లిమిటెడ్ వెంటనే ప్రారంభించాలి

- **టీడీపీ అశ్వరావు పేట ఇన్చార్జి కట్రం స్వామి దొర డిమాండ్**




**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**
పాల్వంచ స్పాంజ్ ఐరన్ ఇండియా లిమిటెడ్ వెంటనే ప్రారంభించాలని టీడీపీ అశ్వరావు పేట ఇన్చార్జి కట్రం స్వామి దొర డిమాండ్ చేసారు. బుధవారం జరిగిన సమావేశంలో అయన మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో ఆనాటి ముఖ్యమంత్రి స్వర్గీయ జలగం వెంగళరావు 1976లో స్పాన్ ఐరన్ ఇండియా లిమిటెడ్ ని కేంద్ర ప్రభుత్వం వారి అనుసంధానంలో నిర్మాణం జరిగింది. 1980 నుండి ఉత్పత్తిలోకి వచ్చింది. ప్రభుత్వాలు మారుతూ వస్తున్నటువంటి కాలం నిర్ణయంలో 2010 ఎన్ఎండిసులోకి వీలీనంచేయడం జరిగినది. నిర్మాణం చేసిన తర్వాత ప్రత్యక్షంగా పరోక్షంగా ఎందరో ఉద్యోగుల కు జీవన భృతి కల్పించినటువంటి ఫ్యాక్టరీ నేడు నిర్మానుషంగా ఉండటం వల్ల ఈ ప్రాంతం మొత్తం ఏజెన్సీ ప్రాంతం కాబట్టి వెంటనే ఫ్యాక్టరీని పునర్నిర్మానం చేసి ఇక్కడ ఉన్నటువంటి ప్రజలకు జీవన కల్పించి గతంలో పనిచేసిన ఉద్యోగస్తులకు పెన్షన్ కూడా వెంటనే ఇవ్వాలని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా దీనిపై దృష్టి సారించి వెంటనే దీనిపై దృష్టి సారించి వెంటనే ప్రారంభించాలన్నారు. ఈసమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు నార్లపాటి శ్రీనివాస రావు, ఉదయ్ కుమార్ మాజీ ఉద్యోగస్తుడు మామిడిపల్లి వెంకటేశ్వర రావు, అంకొలు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.




# రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి

- **బీఆర్ఎస్ పార్టీ ఆందోళన**
- **ఎంపీడీఓ రవీంద్రరెడ్డి కి మెమోరాండం అందజేత**





**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు, అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాలతో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మండల వ్యాప్తంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. బుధవారం మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ముందు కాంగ్రెస్ ప్రభుత్వనికి వ్యతిరేకంగా నినాదలతో నిరసన తెలియజేసి ఎంపీడీఓకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు దొడ్డా రమేష్ మాట్లాడుతూ మండలంలో గుంతలు పడ్డ రహదారులకు వెంటనే మరమ్మ తులు చేపట్టాలని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరై మొదలుపెట్టిన పనులు 70% పూర్త యినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2సం.లు దాటినా వాటిని పట్టించుకో వడం లేదని వెంటనే ఆ పనులను పూర్తి చెయ్యాలని, అన్ని గ్రామ పంచాయతీలలో అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని వాటన్నిటినీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, మండల ఉపాధ్యక్షుడు గాజు బోయిన యేసుబాబు, మాజీ సర్పంచ్ ఉయ్యాల చినవెంకటేశ్వరావు, యువజన విభాగ నియో జకవర్గ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు, నాయకపోడు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రావుల శ్రీనివాసరావు, మహేష్, మాజీ ఎంపీటీసీ కాసిని శ్రీను, బీసీ సంఘం నాయకులు తాళ్ల వెంకటేశ్వరావు, మండల నాయకులు సోడెం గంగరాజు, కుకలకుంట రవి, అబ్దుల్ జిన్న, కోర్స వెంకటేశ్వరావు, ఎస్.సి.సెల్ నాయకులు మద్దెల పుల్లారావు, తోలేం మల్లేశ్వరావు, వల్లెపు నాగేశ్వరావు, కేసిన మధు, వాడపల్లి ఆనంద్రావు, మిడత లక్ష్మీ నారాయణ, గణేష్, నూతి అజయ్, మడిపల్లి పోలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ దీక్షకు పలువురి మద్దతు

- దీక్ష శిబిరంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు
- ఎమ్మార్వో పై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఇటీవలే ప్రభుత్వ భూమిలో ఇండ్లను కూల్చివేసిన సంఘటన తెలిసిందే. గృహాలను కోల్పోయిన వారు, సీపీఐ శ్రేణులు స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా గత రెండురోజులుగా నిరసన తెలుపుతున్నారు. బిఆర్ఎస్ మండల ఆ జుజ్జూరి వెంకన్న, నాయకులు గృహాలు కోల్పోయిన వారికి మద్దతు తెలిపి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పడవేయబడిన గృహాలను ప్రాంతాన్ని పరిశీలించారు. సంఘటన స్థలం నుండి స్థానిక ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకొని ఫోన్ ద్వారా సంప్రదించి ఎమ్మార్వోపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారమే పేదల గృహాలను పడవేశారా..?నోటీసులు జారీ చేస్తే వారు న్యాయస్థానానికి వెళ్లే వారే కథ, ఇండియా స్కూల్ నిర్మించుకోవటానికి ప్రభుత్వానికి ఇంకా ఎక్కడ స్థలం లేదా అని ఆయన ప్రశ్నించారు. గతంలో గతంలో తాము ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పేద ప్రజలు ఇక్కడ గృహాలు నిర్మించుకుంటామని అడగగా అనుమతించామని శాసన సభ్యులు జారీ ఆదినారాయణ సంఘటన స్థలానికి చేరుకోకపోగా కక్ష సాధింపు తోనే ప్రజల గృహాలను పడవేశారని, సిద్ది వెంకటేశ్వరరావు కాలనీ అని పేరు పెట్టినందుకే కక్ష సాధింపు చర్యగా పేదల గుడిసెలను పడవేశారని ఆయన పేర్కొన్నారు. సిపిఐ పార్టీ అంటేనే పేదల పక్షాన నిలబడే పార్టీ అని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు స్పందించి పేదలకు న్యాయం జరిగే విధంగా చూడాలని.స్థానిక ఎమ్మార్వో పోలీస్ శాఖ తెల్లవారు ఝామున రెండు,మూడు గంటల సమయంలో పడవేశారనీ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గృహాలు కోల్పోయి నిరసన వ్యక్తం చేస్తున్న వారు తాటి వెంకటేశ్వర్లు బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**-ప్రత్యామ్నాయం చూపించే వరకు నిరసన దీక్ష విరమించేది లేదు - సిపిఐ**

ఆదివారం అర్ధరాత్రి నిర్దాక్షిణ్యంగా ఇల్లు కూల్చేసిన నిరుపేదలకు న్యాయం చేయాలంటూ అశ్వారావుపేట తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం ఆధ్వర్యంలో నిరసన దీక్ష రెండవ రోజుకు చేరింది.గత 5,6 సంవత్సరాలుగా పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన 200 కుటుంబాల ప్రజలు ప్రభుత్వ భూమిలో గుడిసెలు





నిర్మించుకొని జీవనాన్ని కొనసాగిస్తూ వస్తున్నారు, వారి ఇళ్ళను ఆదివారం అర్ధరాత్రి ఎటువంటి సమాచారం లేకుండా రెవెన్యూ, పోలీసు అధికారులు నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడం జరిగింది, వారికి ప్రభుత్వం న్యాయం చేయాలని , నిరాశ్రయులైన పేద ప్రజలకు ప్రత్యామ్నాయం చూపించాలని, ఇళ్ల స్థలాలు కేటాయించాలని మంగళవారం నిరసన దీక్ష ప్రారంభించారు. పేద ప్రజలు ఎంతో నమ్మకంతో వారికి ఇళ్ల పట్టాలు ఇస్తారని, మౌలిక సదుపాయాలు కల్పిస్తారని కాంగ్రెస్ వారికి ఓట్లు వేసి గెలిపించాలని, అది పక్కన పేద ప్రజలను ఇలా ఇబ్బందులు పెట్టడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు.ఎలక్షన్ల సమయంలో ఓట్లు అడిగే సమయంలో వంగి వంగి దండాలు పెట్టి మీకు పట్టాలు ఇస్తాము, మౌలిక సదుపాయాలు కల్పిస్తాము అంటూ నమ్మ బలికిన కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యే ఇప్పుడు దౌర్జన్యంగా ప్రజల ఇళ్లను కూల్చేసి,ప్రజలకు తీరని అన్యాయం చేసి సమాధానం చెప్పకుండా దాక్కున్న ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అశ్వారావుపేట చుట్టుపక్కల కొన్ని వందల ఎకరాల భూములు భూస్వాముల కబ్జాలో ఉన్నా సరే వాటిని వదిలేసి పేద ప్రజలు కష్టపడి ,అప్పులు చేసి నిర్మించుకున్న ఇళ్లను ఇండ్లను దౌర్జన్యంగా కూల్చేయడం అమానవీయ ఘటన అని వివిధ ప్రజా సంఘాల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నష్టపోయిన పేద ప్రజలకు న్యాయం చేసేంతవరకు ఈ నిరసన దీక్షను విరమించేది లేదని సిపిఐ నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు ముక్తకంఠంతో తెలియజేశాయి.



## ఉడ్ ఫర్నీచర్ ఉచిత శిక్షణకు
# ధరఖాస్తులకు ఆహ్వానం

- బాడిశ శంకరరావు

**దమ్మపేట , సూర్య (మేజర్ న్యూస్)**

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న కుమ్మర యువకులకు ఉచితంగా ఉడ్ ఫర్నీచర్ శిక్షణ కార్యక్రమం లో శిక్షణ పొందేదుకు దరఖాస్తులు స్వీకరించబడుతున్నట్లు భద్రాద్రి జిల్లా కుమ్మరి సంఘం అధ్యక్షులు బాడిశ శంకర రావు తెలిపారు. ఈ మేరకు స్థానిక జిల్లా అసోసియేట్ అధ్య క్షులు గంగాధర శ్రీనివాసరావు నివాసం లో,జిల్లా యువజన విభా గం అధ్యక్షులు బాడిశ ప్రవీణ్ కుమార్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవతరగతిలో ఉత్తీర్ణత సాధించి 18 నుండి 35 ఏళ్ళ లోపు వయస్సున్న యువతీయువకులు ఉడ్ ఫర్నీచర్ శిక్షణా శిబిరం లో దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు.రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యం లో చేస్తున్న ఒక కార్యక్రమానికి జిల్లా కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు బాడిశ శంకర్ రావు చొరవ తో "ఉడ్ ఫర్నిచర్ ట్రైనింగ్" కొరకు కుమ్మరి కుల అభ్యర్థుల నుండి దరఖాస్తులు చేసుకునేలా చర్యలు తీసుకున్నారు. పూర్తిగా భోజన వసతులతో 3 నెలల పాటు శిక్షణ కార్యక్రమాన్ని రాజ మ oడ్రి, హైద రాబాద్ కేంద్రాలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అప్రెంటిస్ లో ఎవరైతే శిక్షణ కార్యక్రమం లో సర్టిఫికెట్ పొందుతారో వారికి అప్రెం టిస్ లో రూ 15 వేల జీతం (భృతి) ను అందిస్తూ యువతీయువకులను ప్రోత్సహిస్తారని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమానికి ఆసక్తి ఉన్న యువతీ యువకులు మీ పేర్లను గురువారం సా యంత్రం వరకు జిల్లా అధ్యక్షులు బాడిశ శంకర్ రావు కు తెలియజేయాగలరని కోరారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 83280 14367 సంప్రదించాలని కోరా రు.ఈ కార్య క్రమంలో పెద్దారపు నాగరాజు ,సోమవరపు శ్రీనివాస్ ,మోదుంపరపు వెంకట్ ,సెగ్గం వెంకటేశ్వర రావు , నూతులపాటి నర్సయ్య , కపిలేశ్వరపు బాలాజీ పాల్గొన్నారు.

# రెండవ రోజు ఘనంగా గిరిజన బాలుర జోనల్ స్థాయి క్రీడలు






- ఉత్సాహంగా పాల్గొన్న గిరిజన ఎమ్మెల్యేలు

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)**

ఐటీడీఏ భద్రాచలం జోనల్ స్థాయి రెండవ రోజు బాలుర క్రీడలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ క్రీడలు జి అశోక్ డిడి ట్రైబల్ వెల్ఫేర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, స్పోర్ట్స్ ఆఫీసర్ బోల్లి గోపాలరావు పర్యవేక్షణలో రెండవ రోజు బాలుర క్రీడలు అండర్ 14, అండర్ 17 విభాగాల్లో క్రీడలు ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లాస్థాయిలో మంచి క్రీడా ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసి రాష్ట్ర సాయి ఏటూరు నాగారంలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొననున్నారు. ఈ రెండు రోజుల్లో క్రీడల్లో బాలికలు 650 మంది, బాలురు 650 మంది మొత్తం 1300 మంది విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొన్నారు. క్రీడాంశాలు కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్, ఆర్చరీ, చెస్, టెన్నికాయిట్, క్యారమ్స్, క్రీడలను నిర్వహించారు. అనంతరం క్రీడాకారులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిడి ట్రైబల్ వెల్ఫేర్ జి అశోక్ ఆధ్వర్యంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తమ చేతుల మీదుగా విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఆఫీసర్ బొల్లి గోపాలరావు, దమ్మపేట ఏటిడిఓ చంద్రమోహన్, ఇల్లందు ఏటిడిఓ, జిసిడిఓ మంగతాయారు, సీనియర్ పీడీలు బుగ్గ వెంకటేశ్వర్లు, ఏ నగేష్, బాలసుబ్రమణ్యం,బి.హరికృష్ణ , బి సైదులు, కే నరసయ్య, టి వీరాంజి, బి హర్షా, బి సక్రాం, వి ప్రసాద్, బి మోతిలాల్, పీఈటీలు డి అంజయ్య, ఏఎస్ఓలు కొమరం వెంకటనారాయణ, ఎస్ నాగేశ్వరరావు, బి రాంబాబు, ఎన్ శంకర్, వ్యాయా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, స్పోర్ట్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# వనమా రాఘవకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**



**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘువేందర్ కు బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసారు.బుధవారం పాల్వంచ లోని రాఘవేందర్ నివాసం వద్ద శుభాకాంక్షలు తెలియజేసి శాలువా తో సత్కరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.**



# రోడ్లు బాగుచేయాలని బీఆర్ఎస్ వినతి

**మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)**

మణుగూరులో పాడైపోయిన రోడ్లు వెంటనే మరమ్మత్తులు చేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. పిన పాక మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాం తారావు పిలుపుమేరకు పినపాక నియోజకవర్గ వ్యాప్తం గా ఉన్న ఎంపీడీవో కార్యాలయాలలో ఎంపీడీవోలకు వినతిపత్రాలు సమర్పించాలని పిలుపునివ్వ డంతో బిఆర్ఎస్ శ్రేణులు మోటార్ సైకిల్ ర్యాలీగా వచ్చి ఎంపిఓ వెంకటేశ్వర్‌రావుకి వినతి పత్రం సమర్పించారు. పాడైన రోడ్లను మరమ్మత్తులు చేయక పోతే ఆందోళన బాట పడతామని పార్టీ మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు స్పష్టం చేసారు.



# గుడ్ షెఫర్డ్ సంస్థ ఆధ్వర్యంలో పలకలు, బుక్స్ పంపిణీ

**ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**

ములకలపల్లి గుడ్ షెఫర్డ్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం అంగన్వాడి పాఠశాలలకు వెళుతున్న 40 మంది చిన్నారులకు పలకలు, బలపాలు, డ్రాయింగ్ బుక్స్, కాపీ రైటింగ్ బుక్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ ఉదయ సుజాత సాగర్, ఆయాఅంగన్వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా చైల్డ్ రైట్స్ వీక్ లో భాగంగా మాదారం గ్రామంలోని గాంధీ బాలల పార్లమెంట్ చైల్డ్ రైట్స్ పై పోలీస్ సిబ్బంది తిరుపతి అవగాహన కల్పించారు. అనంతరం బాలల పార్లమెంట్ సభ్యులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పోలీస్ సిబ్బంది తిరుపతి పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లరావు సిస్టర్ ఉదయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై, బెల్టులు అందజేత

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**



టేకులపల్లి మండలం కొప్పురాయి ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల విద్యార్థులకు బుధవారం ఎంఈఓ టై, బెల్టులను పంపిణీ చేశారు. ఇదే పాఠశాలలో పనిచేసిన, నివాసం ఉన్న దేవవరపు సీతారామయ్య – ఇందిరావతిల జ్ఞాపకార్థం వారి కుమారుడు దేవవరపు వెంకటేశ్వరరావు–సుజాత దంపతులు పుట్టి, పెరిగిన ప్రాంత రుణం తీర్చుకోవడం కోసం కొప్పురాయి పాఠశాల, అంగన్వాడి విద్యార్థులకు టై, బెల్టు వితరణ చేసినట్లు ఎంఈఓ తెలిపారు. ఈ ప్రాంతంలో సీతారామయ్య – ఇందిరావతి సేవలు మరువలేనిదని, వెనుకబడిన ప్రాంతంలో ఆ కాలంలో కనీస వసతులు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# లలిత కామేశ్వర స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ పూజ

- **పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**

పట్టణపరిధిలోని శ్రీ లలిత కామేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం రాత్రి అయ్యప్ప స్వామి పడిపూజ ను ఘనంగా నిర్వహించారు. పూజారి జితేందర్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి అభిషేకాలు విశేష పూజలు నిర్వహించారు. దీక్షపొందిన అయ్యప్ప స్వాములు,గురు స్వాములు అయ్యప్ప గీతాలతో భజనలు చేశారు. వందలాదిమంది మహిళలు భక్తులు భజనల్లో పాల్గొన్నారు. రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని అభిషేకాలు చేశారు.ఈ సందర్భంగా గురుస్వాములను నిర్వాహకులు శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమాల్లో నిర్వాహకులు శివలంక అశ్విన్ కుమార్,కేశబోయిన కోటేశ్వరరావు, కొత్తచెరువు హర్షవర్ధన్,సంగోత్ రంజిత్,పి వెంకటేశ్వర్లు,చెరుకు అశోక్,భాష్యం సాయి గణేష్, ఇమ్మడి సాయి,చిప్ప భాను, దేవినేని రోజా రమణి,శిరపు సుగుణ రెడ్డి,రుతిక్,ప్రేమ్, రాధాకృష్ణ, అనబత్తుల సురేందర్, దేవాలయ పూజారులు సాయి చైతన్య శర్మ,శశాంక్ అయ్యగార్లు పాల్గొన్నారు.



# మణుగూరులో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

- **నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఇందిరాగాంధీ దేశానికి చేసినటువంటి సేవలను గుర్తు చేస్తూ దేశ తొలి మహిళా ప్రధానిగా ఇందిరా గాంధీ ఎన్నో సేవలు అందించారన్నారు.తన పాలన సమయంలో ఎన్ని సంక్షోభాలు ఎదురైనా ప్రధాని హోదాలో ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకొని ముందుకు నడిచారన్నారు. భారతదేశ చరిత్ర ఎన్నటికీ మర్చిపోలేని వ్యక్తుల్లో ఆమె ఒకరని అన్నారు.దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మగా నిలిచారన్నారు. అలాంటి గొప్ప నాయకురాలి జయంతి సందర్భంగా ఇందిరా గాంధీని దేశం మొత్తం గుర్తుచుకోవాల్సిన రోజన్నారు. ఎన్నో సంచలనమైన నిర్ణయాలు తీసుకొని దేశ ప్రగతికి తోడ్పడిన భారతదేశ తొలి మహిళ



ప్రధాని ఇందిరా గాంధీ సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య , 14 లైర్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, పినపాక మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలమూరు రాజు, ఐఎన్ టియుసి సెంట్రల్ బ్రాంచ్ సెక్రటరీ సామ శ్రీనివాస్ రెడ్డి , మండల ముఖ్య నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవ బస్సు జాత ముగింపు సభను జయప్రదం చేయండి

- **సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

సిపిఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా జోడోఘాట్ లో ప్రారంభమైన బస్సు జాత ముగింపు సభ ఈ నెల 22 న భద్రాచలంలో ముగుస్తుందని, ఈ సభ విజయవంతానికి కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపు నిచ్చారు.బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన జిల్లాలోని ఇల్లందు నియోజకవర్గంలోకి బస్సు జాత ప్రవేశిస్తుందని, ఇల్లందు పట్టణములో భారీ ర్యాలీ ప్రదర్శన అనంతరం బహిరంగ సభ జరుగుతుందన్నారు. అక్కడనుండి టేకులపల్లి మీదుగా పాల్వంచకి ప్రవేశించే బస్సు జాతకు ఘన స్వాగతం పలుకుతారని, పాల్వంచలో ర్యాలీ అనంతరం సభ నిర్వహించి అక్కడనుండి బూర్గంపాడు మండలంలోకి ప్రవేశించిన అనంతరం ఐటిసి పిఎస్పిడీ అతిథి గృహంలో బస చేస్తారని అన్నారు. 22వ తేదీ సారపాక నుంచి బస్సు జాత ప్రారంభమవుతుందని సారపాక సెంటర్లో వందలాదిమందితో ర్యాలీ నిర్వహిస్తారని చెప్పారు. గోదావరి బ్రిడ్జి మీదుగా భద్రాచలం చేరుకునే జాతకు పట్టణ ప్రవేశద్వారం వద్ద సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికి ఆహ్వానిస్తారని చెప్పారు. అక్కడనుండి పట్టణమంతా కలియ తిరుగుతూ వంద లాది మోటార్ సైకిళ్లతో భద్రాచల పట్టణ పురవీధులలో భారీ ర్యాలీ జరుగుతుందని అనంతరం అంబేద్కర్ సెంటర్లోని విప్లవ వీరుల విగ్రహాల వద్ద భారీ బహిరంగ సభ ఉంటుందని చెప్పారు. ఈ బహిరంగ సభ విజయవంతానికి పార్టీ శ్రేణులు పాటుపడాలని తెలిపారు. కమ్యూనిస్టుల పని అయిపోయిందంటూ అవాకులు చావాకులు పేలే వాళ్లనోళ్లు మూతపడే విధంగా సిపిఐ శతాబ్ది ఉత్సవాలు జరుగుతున్నయని, వందేళ్ళ పార్టీ చరిత్ర ఉద్యమాలు త్యాగాలను ఇంటింటికి చేరవేయాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. డిసెంబర్ 26న శతాబ్ది ఉత్సవాల ముగింపు



సభ ఖమ్మం కేంద్రంగా ఐదు లక్షల మందితో కనివిని ఎరుగని రీతిలో జరగబోతుందని, ఈ వేడుకకు 45 దేశాల నుండి ప్రతినిధులు తరలి వస్తున్నారని చెప్పారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారతదేశ స్వతంత్రాన్ని కంటే ముందే ఆవిర్భవించిన సిపిఐ మరో 100 కూడా ప్రజల్లో మనగలదని చెప్పారు. ఎర్ర జెండాను అంతమొందించాలని ఎందరో కుటిలో ప్రయత్నాలు చేశారని అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని, కుట్రలు కుతంత్రాలతో ఎర్ర జెండా రెపరెపలను ఎవరు అడ్డుకోలేరని అన్నారు. పేదల పక్షాన పోరాటాలు చేసేది ఎర్రజెండా లేనని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంతటి త్యాగాలకైనా సిద్ధమే అని చెప్పారు. ప్రచార జతలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు, సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, కలవేన శంకర్, కలకోట కాంతయ్య, మణికంఠ రెడ్డి, పల్లె నర్సింహా పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం కల్లూరు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పు శెట్టి రాహుల్, మువ్వ వెంకటేశ్వర రావు, జిల్లా సమితి సభ్యులు రామిరెడ్డి సబ్బా నాగేశ్వరరావు పేరాల శ్రీనివాస్ సాధనపల్లి సతీష్ నిమ్మల రాంబాబు, పద్మజ పాల్గొన్నారు.

# జూలూరుపాడులో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

- మద్దతు ధర లేక కుదేలవుతున్న పత్తి రైతులు
- ప్రభుత్వం పత్తికి రూ.10వేల మద్దతు ధర ప్రకటించాలి
- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర డిమాండ్
- జూలూరుపాడు ఉప మార్కెట్ ను సందర్శించిన రాజ్యసభ ఎంపీ







**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**

జూలూరుపాడులో సిసిఐ కేంద్రాన్ని ఏర్పాటు చేసి పత్తి కొనుగోలు చేయాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.బుధవారం జూలూరుపాడు ఉప మార్కెట్ ను వద్దిరాజు రవిచంద్ర సందర్శించారు. మార్కెట్ లొ పత్తి కొనుగోలు తీరును పరిశీలించారు.పత్తి విక్రయించడానికి మార్కెట్ కు వచ్చిన రైతులతో మాట్లాడారు.ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించకపోవడంతో తాము నష్టపోతున్నామని రైతులు పేర్కొన్నారు.మార్కెట్ లొ పనిచేస్తున్న హమాలీ కార్మికులతో వద్దిరాజు రవిచంద్ర మాట్లాడారు.ఉప మార్కెట్ లో సేదతీరేందుకు షెడ్లు, త్రాగు నీరు,మరుగుదొడ్లు,కనీస వసతులు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,మార్కెట్ లో విద్యుత్ సరఫరా లేదని,దింతో తాము పనిచేస్తున్న ప్రదేశంలో విషసర్పాలు సంచరిస్తున్నాయని, హమాలీ కార్మికులు వాటి కాటుకు గురవుతున్నారని తెలిపారు. మార్కెట్ ను సందర్శించిన అనంతరం రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ తేమశాతం ఎక్కువగా ఉందన్న పేరుతో ప్రభుత్వం పత్తి పంటకు మద్దతు ధర కల్పించడం లేదని,అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాల్సింది పోయి వారిని నష్టాల్లో కూరుకు పోయే విధంగా చేయడం హేయమైన చర్యని అన్నారు.ఇదే విషయమై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో ఫోన్ లొ సంప్రదించడం జరిగిందని,మంత్రి స్పందించి సీసీఐ ద్వారా కొనుగోలు జరుపుతామని హామీ ఇచ్చారని,ఇచ్చిన హామీ ప్రకారం జిన్నింగ్ మిల్లుల వద్ద సీసీఐ ద్వారా కొనుగోలు జరిపి మంత్రి తుమ్మల మాట నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు.పత్తికి సీసీఐ కనీస మద్దతు ధర ఎనిమిది వేల నూట పది రూపాయలు ఉంటే ప్రభుత్వం కిసాన్ యాప్ ద్వారా రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారని,గ్రామీణ ప్రాంత రైతులకు కిసాన్ యాప్ లపై అవగాహన లేక నష్టపోతున్నారని తెలిపారు.జూలూరుపాడు ఉప మార్కెట్ కు భద్రాచలం, బయ్యారం, చర్ల, వెంకటాపురం దూరప్రాంతాల నుంచి పత్తిని విక్రయించేందుకు ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి రైతులు వస్తున్నారని, వారి వద్ద నుంచి ట్రేడర్స్ సీసీఐ మద్దతు ధరకు కొనుగోలు చేయకుండా రూ 5వేలకు పత్తిని కొనుగోలు చేస్తున్నారని, దింతో రైతులు క్వింటాకు రూ 3 వేలు కోల్పోయి తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని,ప్రభుత్వం పత్తికి మద్దతు ధరను రూ. 10వేలు ప్రకటించాలని రవిచంద్ర డిమాండ్ చేసారు.బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మార్కెటింగ్ శాఖ మంత్రిగా హరీష్ రావు జూలూరుపాడు ఉప మార్కెట్ లో శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించారని, కాంగ్రెస్ ప్రభుత్వం మార్కెట్ స్థలంలో శాశ్వత నిర్మాణాలు చేపట్టేందుకు సుమారు మూడు కోట్ల రూపాయలను మంజూరు చేసిందని,ఆ స్థలంలో శాశ్వత నిర్మాణాలు చేపట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం అలసత్వం వహిస్తుందన్నారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కు ధీటుగా జూలూరుపాడు ఉప మార్కెట్ లో పత్తి కొనుగోలు జరుగుతుందని,మార్కెట్ లొ అధికారుల పర్యవేక్షణ కొరవడిందని, జెండా పాట సీసీఐ అధికారుల సమక్షంలో నిర్వహించడం లేదని,దీంతో ట్రేడర్స్ ఇష్టారాజ్యంగా తక్కువ ధరకు కొనుగోళ్లు జరుగుతున్నాయని రవిచంద్ర ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి అధికారుల సమక్షంలో కొనుగోలు జరపాలని,ప్రభుత్వం పత్తి పంటకు మద్దతు ధరను రూ 10 వేలుగా ప్రకటించి సీసీఐ ద్వారా కొనుగోలు జరపాలని రాజ్యసభ సభ్యులు రవిచంద్ర డిమాండ్ చేసారు.ఉప మార్కెట్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,ఉప మార్కెట్లో శాశ్వత విశ్రాంత షెడ్లు,మరుగుదొడ్ల నిర్మాణాలను చేపట్టి కార్మికులకు త్రాగు నీటి కనీస వసతి కల్పించాలని డిమాండ్ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చేసారు.ఈ కార్యక్రమంలొ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ,వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు, జూలూరుపాడు మండల పార్టీ అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి,సొసైటీ డైరెక్టర్ లు రెడ్డిబోయిన రాము, లకావత్ హేమ్లు, మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు యదలపల్లి వీరభద్రం,మాజీ ఎంపీటీసీ బానోత్ శంకర్,మండల నాయకులు వాంక డోత్ వెంకన్న,తాళ్లూరి రామారావు,ఇల్లంగి తిరుపతి,పోతురాజు నాగ రాజు, రాయపాటి వెంకటేశ్వర్లు, హరిలాల్ పురస్తపురపు రామకృష్ణ, మద్ది శెట్టి ప్రకాష్, తాళ్లూరి నవీన్,మాజీ సర్పంచ్ బొజ్య నాయక్, యాసా నాగరాజు, భూపతి శ్రీను,పోతురాజుకృష్ణ, బుడిపుడి ప్రతాప్ పాల్గొన్నారు.



## ఘనంగా ఇందిరాగాంధీ జన్మదిన వేడుకలు

**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**

మండలపరిధిలో ఉక్కు మహిళ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జన్మదిన వేడుకలను అశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ , అశ్వారావుపేట నియోజకవర్గం నాయకులు జూపల్లి రమేష్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మ రాంబాబు చేతులు మీదగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు తుమ్మ రాంబాబు మాట్లాడుతూ భారతదేశపు మొట్ట మొదటి ఏకైక మహిళ ప్రధాన మంత్రి మన ఇందిరాగాంధీ అని పేర్కొన్నారు.ఆమె 1966 నుండి 1977 వరకు వరుసగా మూడు పర్యాయాలు 1980లో 4వ ప్రధాన మంత్రి గా పని చేసిందన్నారు. ఆమె భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఏకైక కుమార్తె అని వివరించారు. నెహ్రూ మొదటి సారి ప్రధాన మంత్రి గా ఉన్నప్పుడు ప్రధాన మంత్రి కి కార్యదర్శిగా జీతం లేకుండా పనిచేయడం జరిగిందన్నారు. 1964 సం లో తండ్రి మరణం తర్వాత రాజ్యసభకు ఎన్నికవ్వవడమే కాకుండా ప్రధానిగా దేశానికి ఎన లేని సేవలు అందించిన ఘనత ఇందిరాగాంధీ కి దక్కిందని తెలియపరచారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టాలి

- వీధి దీపాలు ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించాలి
- దుమ్ము నుండి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలి.
- అఖిలపక్ష పార్టీల డిమాండ్



**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

మణుగూరు నుండి ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ వరకు తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టి,వీధి దీపాలను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని మణుగూరు అఖిలపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. దుమ్ము, దూళి నివారించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలన్నారు. బుధవారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) ఆధ్వర్యంలో మణుగూరు లోని స్నేహ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో అఖిలపక్ష పార్టీలు, సంఘాల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల,సంఘాల నాయకులు మాట్లాడుతూ మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు రోడ్డు గుంతల మయంగా తయారై, వీధి దీపాల వెలుతురు లేక అనేక ప్రమాదాలు జరిగి, అనేక మంది మరణిస్తున్నారని, అనేక మంది గాయాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుంతలు పడ్డ దగ్గర రోడ్డు మరమ్మతులు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, యాష్ కంకర పోసి చేతులు దులుపుకోవడం వలన విపరీతమైన దుమ్ము, దూళీ లేస్తూ ప్రయాణికులు ఈ ప్రాంతం గుండా ప్రయాణించలేని దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ రహదారి గుండా నిత్యం వందలాది ఇసుక లారీలు, బొగ్గు టిప్పర్లు ఇతర వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయన్నారు. ఈ ప్రాంతంలో బి టి పి ఎస్, సింగరేణి, ఇసుక రీచ్లు ఉండి కోట్లాది రూపాయల సి ఎస్ ఆర్ నిధులు, డిఎంఎఫ్ నిధులు వస్తున్నా.. ఈ రోడ్డు అభివృద్ధి పట్ల ఈ ప్రాంత అభివృద్ధి పట్ల ఎందుకు ఇంత నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ప్రశ్నించారు. ఈ నిధులు ఎక్కడ ఖర్చు చేస్తున్నారని ప్రభుత్వాన్ని, ప్రభుత్వ అధికారులను ప్రశ్నించారు. లైటింగ్ కోసం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి స్తంబాలు వేసి, వైర్లు లాగి ఎందుకు వదిలేశారని, లైట్లు ఎందుకు ఏర్పాటు చేయలేదని, కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి వేసింది కాంట్రాక్టర్ల కోసమా? ప్రజల కోసమా? అని ప్రశ్నించారు. ఈ సమస్యలను పరిష్కరించాలని అఖిలపక్ష పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దారుకు, ఎమ్మెల్యే , సబ్ కలెక్టర్ ,కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేసి, వారి దృష్టికి తీసుకెళ్లాలని, అప్పటికీ సమస్య పరిష్కరించకపోతే ఆందోళన ఉదృతం చేయాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆర్. మధుసూదన్ రెడ్డి, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా), దుగ్యాల సుధాకర్ (సిపిఐ), పున్నం బిక్షపతి (బిజెపి), వై. పూర్ణచందర్ రావు (టిడిపి), రవి(న్యూడెమోక్రసీ), గుర్రం శ్రీనివాస్, (బీసీ సంఘం నాయకులు), బోయిళ్ళ. వెంకటేశ్వర్లు (ఎమ్మార్పీఎస్), బత్తుల వెంకటేశ్వర్లు, జె. సూర్యనారాయణ రావు, తురక మధు, తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను, డ్రైనేజీలను వెంటనే మరమ్మతులు చేయాలి

**-బిఆర్ఎస్ పార్టీ డిమాండ్**

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**

అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను, డ్రైనేజీలను వెంటనే మరమ్మతులు చేయాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది.ఈ మేరకు భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు పాల్వంచ మండలంలోని పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని పాల్వంచ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంతపురి రాజు గౌడ్, కాంపెల్లి కనకేష్ పటేల్, కాలేరు సింధు తపస్వి ల ఆధ్వర్యంలో పాల్వంచ ఎంపీడీవో ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా మంతపురి రాజు గౌడ్, కాంపెల్లి కనకేష్ పటేల్, కాలేరు సింధు తపస్వి లు మాట్లాడుతూ పాల్వంచ మండలంలోని 36 గ్రామ పంచాయతీలలో రోడ్లు మొత్తం గుంటల మాయంగా మారాయని, డ్రైనేజీలు అన్ని మురుగునీరు, చెత్తా, చెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయని, తక్షణమే వాటన్నింటిని మరమ్మతులు చేయాలని మరియు పాల్వంచ మండలంలో కొత్త రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని తక్షణమే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించి పాల కవర్గాలను ఏర్పాటు చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళనలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ్లోత్ రంజిత్, మారుమూళ్ల కిరణ్, పూజల ప్రసాద్, కొట్టే రాఘవేంద్ర (రవి), తోట లోహిత్ సాయి, కాలేరు అఖిల్ మహర్షి, తోట ప్రవీణ్, పోసారపు అరుణ్ కుమార్, మహమ్మద్ ఆదిల్, కుమ్మరి కుంట్ల వినోద్, గిద్దలూరి శివ సాయి, కూరెల్లి మురళీమోహన్,దాసరి సురేష్, నడిగట్ల రంజిత్, ఎస్ కె. రియాజ్, వరపర్ల జీవన్, అనిల్, ఫరీద్, షారుక్, మున్నా, హసీబ్, షరీఫ్, సాయి తదితరులు పాల్గొన్నారు.







# గుంతలు పడ్డ రోడ్లు బాగు చేయాలి

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన
- కొత్తగూడెం కార్పొరేషన్లో సమస్యలు పరిష్కరించాలి
- మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి
- కొత్తగూడెం కార్పొరేషన్లో సమస్యలు పరిష్కరించాలని వినతి

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**

గుంతలు పడ్డ రోడ్లు బాగు చేయాలని, కొత్తగూడెం కార్పొరేషన్లో సమస్యలు పరిష్కరించాలని మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేసారు.బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి రామవరం గోధుమ వాగు బ్రిడ్జి మీద నిరసన తెలిపారు. పాడైన రోడ్లు బాగు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో కొత్తగూడెం కార్పొరేషన్ మేనేజర్ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. సీతాలక్ష్మి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు స్థానిక ఎన్నికల పార్టీ ఇంచార్జి వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. రోడ్లు బాగు చేయాలని అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా అధికారుల తీరులో మార్పు రావడం లేదని మండిపడ్డారు. కొత్తగూడెం వ్యాప్తంగా ఎక్కడ గుంతలకు మరమ్మతులు చేసిన దాఖలాలు లేవన్నారు. తక్షణమే కొత్తగూడెం కార్పొరేషన్ వ్యాప్తంగా గుంతలు పడ్డ రోడ్లను బాగు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని, రామవరంలోని శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాల పార్కును అభివృద్ధి చేయాలని కోరారు. కార్పొరేషన్ పరిధిలో కోతులు, కుక్కల బెడద తగ్గించాలని తెలిపారు. రామవరం వనమా పార్కు నేమ్ బోర్డును సరి చేయాలని, పర్యవేక్షణ లోపం కారణంగా మరుగున పడ్డ మరుగుదొడ్లకు మరమ్మతులు చేయాలని స్పష్టం చేశారు. కార్పొరేషన్ వ్యాప్తంగా పాడయిన చోట స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం తవ్విన సీసీ రోడ్లను తిరిగి నిర్మించి పంపు కనెక్షన్లు ఇవ్వాలన్నారు. మూలనపడ్డ పారిశుద్ధ్య ట్రాలీలకు మరమ్మతులు చేసి వార్డుల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ కార్మికులకు ఇవ్వాల్సిన సామాగ్రిని అందజేయాలన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, మాజీ కౌన్సిలర్లు ప్రసాద్, అంబుల వేణు, తోగరు రాజశేఖర్, తాండ్ర శీను, పల్లపు రాజు దూడల కిరణ్, హుస్సేన్, పిల్లి కుమార్, రామిళ్ళ మధు, మునీర్, తమ్మిశెట్టి అశోక్, మద్దెల సుధీర్, వెంకటరమణ, రిజ్వాన్, అజ్మీర విజయ్, బుద్ధి మధుసూదన్ రావు, పేరం సందేశ్, వంటేరు కళ్యాణ్, పూర్ణచందర్ నాయక్, మనోజ్, సిద్ధు, అనీష్, హైమద్, అజ్జు, రిజ్జు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రహదారులపై మొక్కజొన్నలు ఆరబెట్టరాదు



- సి.ఐ. లోడిగ రవీందర్

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**

రహదారులపై మొక్కజొన్నలు ఆరబెట్టరాదని తద్వారా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయని గుండాల సీఐ లోడిగ రవీందర్ సూచించారు. బుధవారం గుండాల, ఇల్లందు రహదారిపై కొంతమంది రైతులు మొక్కజొన్నలు ఆరబెట్టిన ప్రదేశాలను అయిన పరిశీలించి రైతులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కొన్ని ప్రాంతాల్లో రహదారులపై మొక్కజొన్న సహా ఇతర ధాన్యాలను ఆరబెట్టడం వల్ల వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నాయని అన్నారు. రైతులు పంట పొలాల్లో లేదా ఇతర బీడు భూముల్లో మాత్రమే ధాన్యాలను ఆరబెట్టాలని సూచించారు. రహదారులపై మొక్కజొన్న ఇతర ధాన్యాలను ఆరబెట్టి ప్రమాదాలకు కారణమైతే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా వాహనదారులు ఉదయం సాయంత్రం మంచు కురిసే సమయంలో వాహనాల వేగం తగ్గించి తగిన జాగ్రత్తలు తీసుకొని అనుకున్న గమ్యాన్ని చేరాలని కోరారు. ప్రాణం విలువైనదని రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు.



# శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి తుమ్మల సతీమణి..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయాన్ని బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సతీమణి భ్రమరాంబ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆమె కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించారు. ఆలయ అర్చకులు ఆమెకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం ఇచ్చి అమ్మవారి కుంకుమ, శేష వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు, తదితరులు ఉన్నారు.

# 1535 ద్వారానే కార్మికుల సమస్యలు పరిష్కారం



**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

విద్యుత్ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ -1535 అలుపెరుగని పోరాటం చేస్తున్నదని యూనియన్ బిటిపిఎస్ రీజియన్ నాయకులు పేర్కొన్నారు.బీటీపీఎస్ లో పని చేస్తున్న పలువురు కార్మికులు కర్మగారం లో బుధవారం కార్మిక సంఘం-1535 లో చేరారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు వి. ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆర్. రామచందర్ యూనియన్ స్టేట్ కమిటీ సభ్యులు ఏ. వెంకటేశ్వర్లు,సిద్దుల హుస్సేన్, బి.జార్జ్ లు మాట్లాడారు. కారుణ్య నియామకాల కోటాలో నియమితులైన కార్మికులకు డిప్లమా,బిటెక్ విద్యార్హతలు ఉంటే.. వారినీ సబ్ ఇంజనీర్లు గా కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేశారు.స్థానిక సమస్యలపై మాట్లాడుతూ కర్మాగారంలో కార్మికుల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల పని ఒత్తిడి పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. కర్మాగారానికి సాంక్షన్ పోస్టులు ఇచ్చి కార్మికులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే 1535 యూనియన్ ద్వారానే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సిహెచ్.వెంకటేశ్వర్లు,కె. వీరబాబు,బి.నరసింహారావు, జి.రవికుమార్, బి.చిన్నరాజు, జి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. యూనియన్ లో ఎన్. మల్లన్న, కే.రంగారావు, జి. దుర్గాప్రసాద్,డి.తేజ, ఈ. సుమంత్, బి. భరత్,ఎన్. యోగేష్ తదితరులు నూతనంగా సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు.



## హజ్రత్ ఖాసీం దుల్హా మౌలాచాన్ దర్గాలో ఘనంగా చాదర్, సందల్ కార్యక్రమం

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

కులమతాలక తీతంగా స్థానిక దో నెంబర్ బస్తిలో ఉన్న హజరత్ ఖాసీం దుల్హా దర్గా షరీఫ్ లో బుధ వారం సాయంత్రం చాదర్, సందల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దర్గాలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నిర్వా హకులు మేళా తాళాలతో, విద్యుత్ దీపాలు అలంకరించిన హంస వాహనం లో సందల్ ను ఊరేగిస్తూ సత్యనారాయణపురం లోని హజరత్ నాగోల్ మీద చాన్ దర్గాకు బయలుదేరాయి. ఈ ఊరేగింపు దో నెంబర్ బస్తి నుండి బయలుదేరి పాత బస్టాండ్, జగదంబ సెంటర్, కొత్త బస్టాండ్, సత్యనారాయణపురం మీదుగా హజ్రత్ నాగుల మీద దర్గాకు చేరుకుంది. ఈ కార్యక్రమం దర్గా మాలిక్ లక్ష్మీనారాయణ ఆధ్వ ర్యంలో నిర్వహించగా ముఖ్య అతి థిలుగా ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, దర్గా కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

**ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**



పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్న వరపు కనకయ్య ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో గౌరీ నాగే శ్వరరావు అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పత్తి రైతులను తేమ పేరుతో రైతుల వద్ద నుండి పత్తి పంట అతి తక్కువ ధరలకు దళారులు కొనుగోలు చేస్తూ పత్తి రైతులను మోసం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఏమిటని ప్రశ్నిం చారు. పత్తి రైతులను ప్రభుత్వం వెంటనే అందుకోని మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు .అకాల వర్షాల వల్ల రైతాం గం పంటలు దిగుబడి లేక నష్టపో తుంటే ఒకపక్క దళారీ వ్యవస్థ విచ్చ లవిడిగా రైతాంగాన్ని మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించా లని డిమాండ్ చేశారు. రైతులను మోసం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకుబోమని రైతాంగాన్ని సమీ కరించి ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, వూకంటి రవికుమార్, మాలోతు రావూజా, పోడియం వెంకటే శ్వర్లు,నిమ్మల మధు,గొగ్గల ఆదినా రాయణ,కుంజా రామ్మూర్తి, గుగులోతు దేవెందర్, కోండ్రు రాఘవయ్య, సోయం కృష్ణ, వర్సా శ్రీరాములు, బైరు ప్రసాద్, గుగులోతు రవీందర్,పద్దం తిరుప తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సంక్షేమంమే ప్రభుత్వ ప్రాధాన్యం

- **కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)**



అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కటింగ్ చేసి వేడుకలను ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో కుటుంబాలు వయోవృద్ధులను నిర్లక్ష్యం చేసే పరిస్థితులు పెరిగిపోతు న్నాయని, ఒంటరితనం, ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు వంటి అంశాలు వృద్ధులను బాధిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సమర్థవం తంగా అమలు చేయడానికి జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని తెలిపారు. పోషణ భృతి పొందాల్సిన వృద్ధులకు చట్ట ప్రకారం భృతి అందుకునేలా జిల్లా సంక్షేమ శాఖ, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్లతో సమన్వయం చేసి వేగవంతమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డుల్లోని సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు చేపడుతున్నా మని, వృద్ధులందరికీ ఆరోగ్య మరియు జీవన భీమా పథకాలపై అవగా హన కల్పించడానికి ప్రత్యేక క్యాంపులును నిర్వహిస్తామని తెలిపారు.అలాగే కొత్తగూడెం ప్రభుత్వ దవాఖానలో వృద్ధుల కోసం ప్రత్యేక క్యూ లైన్, జిరియాట్రిక్ వార్డ్‌ను ఏర్పాటు చేయించి మెరుగైన వైద్య సేవలు అందజేస్తున్నామని, స్పెషలిస్ట్ డాక్టర్లతో వెల్‌నెస్ సెషన్లు నిర్వహించేందుకు చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించారు. వృద్ధులను ప్రధానంగా లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న సైబర్ మోసాలు, ఆన్‌లైన్ ఫ్రాడ్‌లను అరికట్టేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తా మని కలెక్టర్ తెలిపారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్‌కు సంబంధిం చిన పెండింగ్ సమస్యలు త్వరితగతిన పరిష్కరించేలా సంబంధిత అధి కారులకు ఆదేశించినట్లు పేర్కొన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూ వృద్ధుల కోసం ప్రభుత్వం అందిస్తున్న రూ 2016 ల చేయూత పెన్షన్‌ను క్రమంగా అందజేస్తున్నామని, కొత్త దర ఖాస్తుల కోసం ఆన్‌లైన్ వెబ్సైట్ అందుబాటులోకి వచ్చిన వెంటనే ప్రచారం చేసి అర్హులందరికీ దరఖాస్తు చేసే అవకాశం కల్పిస్తామని తెలిపారు. 60 ఏళ్లు నిండిన మహిళలు పదిమంది గ్రూపులుగా ఉన్నట్ల యితే వారికి బ్యాంకుల ద్వారా రివాల్యూషన్ ఫండ్స్ అందించే సదుపాయం కల్పించే ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వృద్ధులం దరూ తప్పనిసరిగా ఆరోగ్య భీమా పొందేలా అవగాహన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.అనంతరం వృద్ధాశ్రమాల నిర్వాహకులు, వయో వృద్ధుల అసోసియేషన్ సభ్యులు, వృద్ధుల సంక్షేమానికి సేవలందిస్తున్న వ్యక్తులను సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ అసోసి యేషన్ సభ్యులు తమ సమస్యలు, అభ్యర్థనలు జిల్లా కలెక్టర్ కి వివరిం చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు సురేష్, సందీప్, కృష్ణయ్య, శివప్రసాద్, యూసఫ్, శివరామ్, భూషణ్ రావు, వెంకటేశ్వర్లు, సిడిపివోలు లక్ష్మీ ప్రసన్న, పద్మశ్రీ, వరప్రసాద్, నరేష్, ప్రవీణ్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, వయోవృ ద్ధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం సబ్ జైల్ లో అగర్బత్తి తయారీ యూనిట్




- **ముఖ్య అతిథిగా హాజరైన సౌమ్య మిశ్రా**

**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్ )**

భద్రాచలంలోని ప్రత్యేక ఉపజైల్ లో కొత్త అగరు బత్తి తయారీ యూనిట్ ను తెలంగాణ జైళ్ల శాఖ ఆరంభించింది.బుధవారం జరిగిన కార్యక్రమా నికి డాక్టర్ సౌమ్య మిశ్రా డీజీ ప్రిజన్స్, సీఎస్ సమక్షంలో అగరబత్తి తయారీ యూనిట్ ప్రారంభించారు. దక్షిణ అయోధ్యగా విరజిల్లుతున్న భద్రాచల దేవస్థానంలోప్రతిరోజూ సమర్పించే పుష్పాలను సేకరించి, వాటిని బొగ్గు లేకుండా పర్యావరణహిత అగరుబత్తులుగా మార్చడం ఈ యూనిట్ ప్రత్యేకత. దేవాలయ పరిసరాల పరిశుభ్రత,పర్యావరణ పరిర క్షణతో పాటు ఖైదీలకు గౌరవప్రదమైన ఉపాధి కల్పించేందుకు ఈ నమూనా దోహదం చేస్తుందని ఆమె వివరించారు. జైళ్లు కేవలం నిర్బంధ కేంద్రాలుగా కాకుండా, పరివర్తన,నైపుణ్యాభివృద్ధి, కొత్త ఆశలకేంద్రాలు కావాలని ఉద్ఘాటించారు. దేవాలయాల్లో విస్తారంగా ఏర్పడే పుష్ప వ్యర్థాలను విలువైన ఉత్పత్తులుగా మార్చే " వేస్ట్ టు వెల్త్' కార్యక్రమం,ఖై దీలకు నైపుణ్యాలు నేర్పుతూ స్వీయ అభివృద్ధికి దారితీయగల మార్గం అని పేర్కొన్నారు.ఖైదీల సమాజంలో తిరిగి బాధ్యతాయుత సభ్యులుగా మారేందుకు అవసరమైన శిక్షణ, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొం దించడమే జైళ్ల శాఖ ప్రధాన లక్ష్యం అని ఆమె స్పష్టం చేశారు.భద్రాచ లంలో పర్యావరణహిత యూనిట్ ను ఏర్పాటు చేసిన సిబ్బందిని అభి నందిస్తూ,ఇలాంటి స్థిరమైన పరిశ్రమలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించను న్నట్లు తెలిపారు.జిల్లా జైలు, కరీంనగర్ లో ప్రారంభించిన పైలట్ యూనిట్ ఇప్పటికే విశేష ఫలితాలు సాధించిందని కూడా తెలియజే శారు. ఆ యూనిట్ ద్వారా ఖైదీలలో క్రమశిక్షణ, పనిపై బాధ్యత, ప్రవర్త నలో సానుకూల మార్పులు స్పష్టంగా కనిపించాయి. భద్రాచలం యూనిట్ కూడా ఇదే నమూనాను అనుసరిస్తూ, ఖైదీలకు శ్రద్ధతో కూడిన శిక్షణ, నిరంతర పని అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుంద న్నారు. రిఫార్మేషన్, రిహాబిలిటేషన్, రీసోషలైజేషన్ అనే మూడు ముఖ్య స్తంభాలను మరింత బలోపేతం చేయడమే ఈ యూనిట్ ఉద్దేశం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఎన్. మురళీ బాబు, ఐజి ప్రిజన్స్ ఎం.సంపత్, డి ఐ జి ప్రిజన్స్ వరంగల్ రేంజ్,ఏ. శ్రీధర్,ఖమ్మం జిల్లా ఉప జైళ్ల అధికారి జే. ఉపేందర్, సూపరింటెండెంట్ జైలు సిబ్బంది ఖైదీలు పాల్గొన్నారు.

# రహదారులకు మరమత్తులు చేపట్టాలి



- **మండల బిఆర్ఎస్ పార్టీ డిమాండ్**

**ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-**

మండల వ్యాప్తంగా దెబ్బతిన్న రహదారులకు మరమ త్తులు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తూ వాటికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులూ మాట్లాడారు. జిల్లా పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు పిలుపు మేరకు మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు ఆధ్వ ర్యంలో నాయకులు కార్యకర్తలు ఎంపీడీవో కార్యాల యం వరకు ర్యాలీగా వెళ్లినట్లు తెలిపారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరై పెండిం గ్ లో ఉన్నటువంటి బీటీ రహదారులు, హై లెవెల్ బ్రిడ్జిలు,జిపి ఆఫీసులు, రిటర్నింగ్ వాల్, సెంట్రల్ లైటింగ్ పనులు త్వరత గతిన పూర్తి చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు శన గపాటి సీతారాములు, తాండ్ర రాంబాబు, తుర్రం శ్రీను, భూక్య ధర్మ, బైటి రాజేష్, వాడే నాగరాజు, కోండ్రు సుందర్ రావు, తాటి ప్రవీణ్,బైటి రాము, గంగ వరపు సుధాకర్, సూరం పుల్లారావు,తానం కృష్ణ, సున్నం సుశీల, వడ్డే హనుమంతరావు, పూరేటి నర్సిం హారావు, ఊరపెద్ది వెంకన్న, సున్నం రాజు, నునావత్ రమేష్, నున్న నాగబాబు, భూక్యా నంద, భూక్యా నాగరాజు, కుదుప శివయ్య, ఐతంరాజు నాగేశ్వ రావు,కొట్టె శేషు, పుప్పాల గోపి, కుంజా రాంబాబు, ఆదిమూలం యాదగిరి, ప్రమోద్ కుమార్, సిద్దెల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి జీవితాలను మార్చే శక్తి ఒక విద్యకు మాత్రమే

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

,ప్రతి ఒక్కరి జీవితాలను మార్చే శక్తి ఒక విద్యకు మాత్రమే ఉందని విద్యార్థి కూడా కష్టపడి చదివి తాను ఏర్పాటు చేసుకున్న అటువంటి లక్ష్యాలను సాధించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి సులోచన రాణి అన్నారు. బుధవారం కళాశాల ఆవరణంలో జరిగిన ద్వితీయ సంవత్సర విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్ డే కార్యక్రమంలో మాట్లాడారు. ప్రతి విద్యార్థిలో అంతర్గత శక్తి ఉంటుందని తాను అనుకున్నది సాధించాలంటే తనలోని ప్రతిభ బయటికి రావాలని కోరారు. అందుకు కళాశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి అన్ని సదుపాయాలను సద్వినియోగ పరుచుకొని రాబోయే పరీక్షల్లో మంచి మార్కులు సాధించి జిల్లా స్థాయిలలో కళాశాల పేరును నెలపాలని కోరారు. కళాశాల ఆవరణంలో విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బసవమ్మ, సత్యవతి, ముంతాజ్ ఆలీ, బాబురావు, శంకర్రావు, శ్రీనివాసరావు, యాకూబ్, వరలక్ష్మి , ప్రమోద్ కుమార్, నాగేశ్వరరావు, సంజీవరెడ్డి, సాంబయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించండి

**రాష్ట్ర విద్యాశాఖ జెడి వెంకటనరమ్మ పలు పాఠశాలలను సందర్శన**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**

మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను బుధవారం రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ కె వెంకట నరసమ్మ,అధికారుల బృందం సందర్శించారు.మండల కేంద్రంలోని పెండ్యాల భాగ్యమ్మ మెమోరియల్ ప్రాథమిక పాఠశాల,పడమటి నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. అనంతరం జెడి వెంకట నరసమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 5.0 అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను సందర్శించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా ఉపాధ్యాయులు ఉండాలని ఆదేశించారు.5.0 కార్యక్రమ ముఖ్య ఉద్దేశం విద్యార్థులకు విద్యను అందించడమేనని పేర్కొన్నారు.వచ్చే ఏడాది మార్చి నెలలో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని తెలిపారు.మండల విద్యాశాఖ అధికారి నిత్యం పాఠశాలను పర్యవేక్షిస్తూ పాఠశాల లు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని,పాఠశాలల్లో పచ్చదనంతో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా చూడాలని ఆదేశించారు.పాఠశాల తరగతి గదులు,ఆవరణం,మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని



తెలిపారు.రాష్ట్ర అధికారులు సందర్శించి పాఠశాలలో నిరుయోగంగా ఉన్న వస్తువులను వెంటనే తొలగించాలని సూచించారు.ఈ సందర్భనలొ ఏఎంఓ నాగ రాజశేఖర్,డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్,భద్రాద్రి కొత్తగూడెం విద్యాశాఖ కమ్యూనిటీ కోఆర్డినేటర్ ఎస్కే సైదులు,మండల నోడల్ ఆఫీసర్ పి సంజీవరావు,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టి లక్ష్మీ నరసయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి నేతాజీ, ఉపాధ్యాయులు సీతారాములు, జిదుల మహేష్, ధరావత్ నవనీత, ఐఆర్పిలు సాంబశివరావు, జక్కుల శ్రీనివాసరావు,పద్మ పాల్గొన్నారు.



## ఘనంగా ఉక్కు మహిళ

# ఇందిరా గాంధీ జయంతి

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని ఉక్కు మహిళగా పేరు తెచ్చుకున్న ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఇందిరాగాంధీ భారత దేశం లో పేద బడుగు బలహీన మైనారిటీ వర్గాల అభివృద్ధికి చేశారని భూమి లేని పేదలకు భూములు పంచిన ఘనత ఇందిరమ్మదే అన్నారు. బ్యాంకులను జాతీయం చేసి ఇళ్ళు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు కట్టించిందని ఆమె దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ ,మండల అధ్యక్షులు దేవనాయక్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, రెడ్యానాయక్, పోశాలు, బోడ మంగీలాల్, వీరభద్రం, శివ, సంజయ్, లక్ష్మయ్య, నరసయ్య, మునుస్వామి, తిరుపతి, నవీన్, బాబు,బానోత్ రవి, సర్దార్, సేవ్యా, ధర్మయ్య, గణేష్, ఈశ్వర్, నాగేష్, జరపుల శివ,నరేందర్, లావుడ్యా సురేష్, రాజా, హనుమంతు, సుధీప్ తదితరులు పాల్గొన్నారు.

# అకిట్స్ ఇన్ఫో ట్రిక్స్ 2కె25 టెక్ ఫేస్ట్ విజయవంతం




**సుజాతనగర్,సూర్య(మేజర్ న్యూస్)**

మండలపరిధిలోని అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మేషన్ లెర్నింగ్, డేటా సైన్స్ డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఇన్ఫో ట్రిక్స్ 2కె25 పేరుతో టెక్నికల్ ఫేస్ట్, సంస్కృతిక ప్రదర్శనలను నిర్వహించిన కార్యక్రమం విజయవంతంగా ముగిశాయి. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఈఓ ఎండి గౌస్ పాషా హాజరయ్యారు. అనంతరం జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ వేగంగా అభివృద్ధి చెందుతుందని సాఫ్ట్వేర్ రంగంలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. విద్యార్థులు టెక్నాలజీని ఉపయోగించుకొని కొత్త ఆవిష్కరణలకు సిద్ధం కావాలన్నారు. మొదటి రోజు టెక్నికల్ ఈవెంట్ లో భాగంగా పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్పో, జామ్ లు రెండో రోజు సాంస్కృతిక ప్రదర్శనలో నిర్వహించారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమలోని సాంకేతిక విజ్ఞానాన్ని ప్రదర్శించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కంప్యూటర్ విభాగం అధిపతి రవి కిరణ్ బహుమతులను అందజేశారు .ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ తో దోసపాటి వెంకటేశ్వరరావు ,సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ చావా లక్ష్మీ నారాయణ, ప్రిన్సిపాల్ దయాకర్,రమేష్, శ్రీకాంత్, సైదయ్య, బాబురావు, లక్పతి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ జె. శ్రీనివాస్, హెచ్ఓడి లు మునీర్, కృష్ణ మోహన్, వినోద్, వెంకటేశ్వరరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేల మీద ఉన్న వారిని ఆదుకోండి

- **సృష్టి కర్త అయిన దైవం మిమ్మల్ని ఆదుకుంటాడు.**
- **జమాతే ఇస్లామి హింద్**

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)**

ప్రతి సంవత్సరం చలికాలంలో వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేసే వారమని, ఈ సంవత్సరం స్వెటర్స్ పంపిణీ చేస్తున్నామని అధ్యక్షులు మాజిద్ రబ్బానీ తెలియజేశారు. చమన్ బస్తీ లోని జ్యోతి, బుడిద గడ్డ లోని వృద్ధాశ్రమం లోని వృద్దులకు జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో. స్వెట్టర్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మానవ సేవ యే మాధవ సేవ" అని సమాజం లో ఉన్న పేదవారి అవసరాలు తీర్చే వారిని దైవం కరుణిస్తాడని అని అన్నారు.సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని మానవులంతా ఆయన దాసులే అని సహాయం చేసేటప్పుడు కుల మతాలకు అతీతంగా మానవతా దృక్పథంతో సహాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ బాసిత్, అబ్దుల్ మన్నాన్, షమీం, పర్వీన్ సుల్తానా, అయేషా, ఇఖ్రా, వృద్ధాశ్రమం నిర్వాహకులు. పాల్గొన్నారు

# శత్రుదేశాలను వణికించిన ధీరవణిత ఇందిరాగాంధీ

- **నిరుపేదలకు కూడు గూడు కల్పించిన మానవతామూర్తి..**
- **టిపిసిసి సభ్యులు జె.బి. శౌరి**
- **ఘనంగా భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు..**



**కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్)**

పేదల దారి చూపిన దివ్యనాయకురాలు, దేశ రాజకీయాల్లో దుమ్మురేపిన లెజెండరీ నాయకత్వ ప్రతిభ భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీకే సాధ్యమని, శత్రుదేశాలను వణికించి భారత్ ను శక్తివంతమైన దేశంగా నిలబెట్టిన మహానుభావురాలు అని, దేశ ప్రయోజనంపై రాజీ పడకుండా నిరుపేదలకు కూడు గూడు కల్పించిన మానవతామూర్తి అని టిపిసిసి సభ్యులు జె.బి. శౌరి అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు కొత్తగూడెం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.డి గౌస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా త్రీటౌన్ వద్ద గల ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూలుజల్లి ఆమె సేవలను గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా జె.బి. శౌరి మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ పేరు వినగానే శత్రువులు వణికే నాయకత్వం గుర్తుకు వస్తుందని, దేశ ప్రయోజనంపై రాజీ పడని ఆ ధైర్యం, ఆ విజన్... భారత్‌ను శక్తివంతమైన దేశంగా నిలబెట్టిన ఆ మహానుభావురాలని ఈ దేశం ఎన్నటికి మరువదన్నారు.పేదలకు బ్రతుకునీడినీ, రైతుకు గౌరవాన్నీ, మహిళలకు సాధికారతనీ ఇచ్చిన నాయకురాలు ఇందిరమ్మ అని, దేశానికి ఏ ప్రమాదం ఎదిరించినా వెనక్కి తగ్గని నాయకురాలని, నేటి రాజకీయాల్లో ధైర్యవంతమైన, స్పష్టమైన నిర్ణయాలు తీసుకునే నాయకత్వం ఆమెదేనని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఏలూరి కోటేశ్వరరావు, ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్, మాజీ కౌన్సిలర్ తంగెళ్ల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ బాణోత్ ఈశ్వర్ సింగ్, పట్టణ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండి ఉస్మాన్, చుంచుపల్లి మండల కన్వీనర్ పగడ బిక్షపతి, పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఎండి ఖాజాభక్ష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి దావూద్, ఎస్సీ సెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఏలూరి రాందాస్, జిల్లా మైనార్టీ నాయకులు ఎస్కే నిస్సార్, కాంగ్రెస్ నాయకులు ఎస్కే నయూమ్, దుర్గారావు, శివకృష్ణ, లక్ష్మయ్య, పల్లావుల కృష్ణమూర్తి, రవికుమార్, యువజన కాంగ్రెస్, నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.

## కరెంట్ బిల్లుల లొల్లి...
# కట్టకపోతే కరెంట్ కట్..

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
కరెంట్ బిల్లులు చెల్లించలేదని బుధవారం బొమ్మనపల్లి ఫిడర్ పరిధీలో విద్యుత్ ఉద్యోగులు చాలా కాలంగా ఉన్న మొండి బాకాయిల కనెక్షన్లను కట్ చేశారు. ఎలాంటి సమాచారం లేకుండా బిల్లులు ఇప్పటికిప్పుడు బిల్లులు చెల్లించమంటే ఎలాగాని బాధితులు అధికారులను ప్రశ్నించారు. ఇంట్లో పిల్లలున్నారని, కరెంట్ లేకుంటే దోమలు, ఇబ్బందులు పడుతామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బొమ్మనపల్లి ఏఈ బుజ్జి కన్నయ్య మాట్లాడుతూ బొమ్మనపల్లి ఫీడర్లో సంవత్సరంపైనా పెండింగ్లో ఉన్న 20 మొండి బాకాయిల కనెక్షన్లను కట్ చేశామని, అనుమతి లేకుండా



విద్యుత్ వినియోగిస్తున్న 10 కనెక్షన్లను తొలగించామని తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు కట్టకపోతే రూ.75 ఫైన్, బాకాయికి ఫైన్ పడుతు వస్తుం దని, వినియోగదారులు ఇబ్బంది పడకుండా బిల్లులు సకాలంలో చెల్లించుకోవాలని సూచించారు. కరెంట్ బిల్లులు బకాయిలు ఉన్నా వినియోగదారులు కొద్ది కొద్దిగా కట్టుకొని బాకాయిలను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఏండ్ల తరబడి కట్టని కనెక్షలను తొలగిస్తామని తెలిపారు.

## గరీబీ హటావో నినాదంతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన ఇందిరాగాంధీ

- టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**
పట్టణం లో ఉక్కు మహిళ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జన్మదిన వేడుకలు రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ తో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్ పాల్గొని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఇందిరాగాంధీ విగ్రహం కి పూలమాల వేసి నివలర్పించి అనంతరం ఎడవల్లి కృష్ణ గద్దల రమేష్ మాట్లాడారు. భారతదేశపు మొట్టమొదటి ఏకైక మహిళ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ 1966 నుండి 1977 వరకు వరుసగా మూడు పర్యాయాలు 1980లో 4వ ప్రధాన మంత్రి గా పని చేసిందన్నారు. ప్రధానిగా దేశానికి ఎన లేని సేవలు అందించిన ఘనత ఇందిరా కి దక్కిందన్నారు. రాజభరణలు రద్దు లో కీలక పాత్ర పోషించి రద్దు చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమములో పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, పాల్వంచ ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు పెంకి శ్రీను,పట్టణ ఓబీసీ అధ్యక్షులు ఫారెస్ట్ చారి,పాల్వంచ మండల ఓబీసీ అధ్యక్షులు కట్ట సోమయ్య,నాయకులు రాములు నాయక్,స్వాతి రెడ్డి,తులసి రామ్ దాసరి యాకయ్య, నాయక్,బాలు



నాయక్,పాషా,దేవ తదితరులు పాల్గొన్నారు

## జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్‌నాయక్‌కు ఘన స్వాగతం

- జూలూరుపాడు నుంచి కొత్తగూడెం వరకు ద్విచక్రవాహన ర్యాలీ
- బంజారా సాంస్కృతి, సాంప్రదాయాలను కాపాడేందుకే పాటుపడుతున్నాం
- జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్‌నాయక్

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)**
విదేశీ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి జిల్లాకు వచ్చిన బంజార సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్‌కు జేఏసీ వైస్ చైర్మన్ వీరునాయక్ ఆధ్వర్యంలో నాయకులు ఘన స్వాగతం పలికారు. జిల్లాలోకి ప్రవేశించే జూలూరుపాడు మండలం వద్ద నాయకులు, కార్యకర్తలు కలిసి శంకర్‌నాయక్‌కు పూలదండలు వేసి స్వాగతం పలికిన అనంతరం అక్కడి నుంచి సుజాతనగర్ మీదుగా కొత్తగూడెంలోని పోస్టాఫీస్ సెంటర్ వరకు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. పోస్టాఫీస్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి శంకర్‌నాయక్ పూలమాల వేసి నివాళి అర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. బంజారా సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకునేందుకు జేఏసీ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది గిరిజనుల ఆరాధ్య దైవం అయినా శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని జాతరను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, ఇప్పటికే జాతర నిర్వహణ కోసం అవసరమైన స్థలం, నిధుల గురించి మంత్రులను, ఎమ్మెల్యేలను కలిసి విన్నవించడం జరిగిందన్నారు. బంజారా యువకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న బంజారా నాయకులు జేపీసీలో భాగస్వాములుగా ఉండాలనే ఆకాంక్షతో ప్రతి ఒక్కరికి స్థానం కల్పించడం జరిగిందన్నారు. అనంతరం వైస్ చైర్మన్ డాక్టర్ వీరు నాయక్ మాట్లాడుతూ రష్యా దేశంలో వైద్య విద్యార్థులకు పలు శిక్షణ తరగతులు నిర్వహించడంతో



పాటు వివిధ అంశాలపై రీసర్చ్‌ను డాక్టర్ శంకర్ నాయక్ విజయవంతంగా పూర్తి చేసి ఇండియాకు తిరిగి వచ్చారన్నారు. ఆయన ఇదే విధంగా వైద్యరంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తూ ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలవాలని కోరారు. అటు వైద్యరంగంతోపాటు ఇటు బంజరాల అభివృద్ధికి డాక్టర్ శంకర్‌నాయక్ చేస్తున్న కృషి ఎనలేది దని కొనియాడారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జేపీసీ కో కన్వినర్లుగా నియమించబడిన జూలూరుపాడు మండలానికి చెందిన కొమ్ముగూడెం గ్రామ నివాసి బానోత్ కిషన్ నాయక్, మాచినపేట గ్రామ నివాసి లకావత్ నాగేశ్వరావు, లక్ష్మీదేవిపల్లి మండలం సీతారాంపురం గ్రామ నివాసి మోహన్ నాయక్‌లకు నియామక పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో జేపీసీ నాయకులు గోబ్రియ నాయక్, చందర్ నాయక్, లాల్ సింగ్ నాయక్, కేశవ్ నాయక్, జయరాం చౌహన్, కాన్షిరాం నాయక్, మోహన్ నాయక్, రమేష్ నాయక్, భరత్ నాయక్, శివ నాయక్, హనుమంతు నాయక్, కిషన్ లాల్ నాయక్, రమేష్ నాయక్, కిషన్ నాయక్, భీమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.


## ప్లాంటేషన్లను పరిశీలించిన డిఎఫ్ఓ కృష్టాగౌడ్,ఎఫ్డిఓ కోటేశ్వరరావు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**
జూలూరుపాడు ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని వినోభనగర్,రాజారావు పేట బీట్ ల లోని ఫారెస్ట్ ప్లాంటేషన్లను బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ అధికారి జి కృష్టాగౌడ్, కొత్తగూడెం ఫారెస్ట్ డివిజన్ అధికారి యు కోటేశ్వరరావు సందర్శించారు. సందర్శనలో భాగంగా రాజారావు పేట బీట్ లో గత సంవత్సరం ప్రారంభించిన ప్లాంటేషన్ ను,నేచురల్ ఫారెస్ట్ లో పర్యటించిన అనంతరం వినోభ నగర్ బీట్ పరిధిలోనిరెండు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన రెండు ప్లాంటేషన్లను డిఎఫ్ఓ, ఎఫ్డిఓ పరిశీలించారు. అనంతరం డీఎఫ్ఓ కిష్టాగౌడ్ మాట్లాడుతూ ఫారెస్ట్ అభివృద్ధి పనులపై వాకబు చేశారు.అటవి ప్రాంత అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సిబ్బంది అటవీ సంరక్షణను పటిష్టంగా చేపట్టాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్వో జి ప్రసాదరావు, సెక్షన్ అధికారి మల్లయ్య, వినోబా నగర్ ఎఫ్బిఓ ఏ రేఖ,రాజారావుపేట ఎఫ్బిఓ ఎస్కె రహీం, ఎఫ్బిఓ లు కిషన్, చింత వెంకటేశ్వర్లు,శ్రవణ్,శరణ్ పాల్గొన్నారు.

## పొగమంచు వాతావరణంలో వాహనదారులు జాగ్రత్త : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)**
శీతాకాలంలో దట్టమైన పొగమంచు కారణంగా రహదారులపై విజిబిలిటీ తీవ్రంగా తగ్గిపోతుందని, ఇటువంటి పరిస్థితుల్లో వాహనదారులు అదనపు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పొగమంచు ఎక్కువగా ఉండే తెల్లవారుజామున అత్యవసరమైతే తప్ప ప్రయాణాలను





టీని మరింత తగ్గిస్తాయని సూచించారు. కారులో హీటర్ ఆన్ చేసి అద్దాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవడం కూడా ముఖ్యమన్నారు. ముందుగా వెళుతున్న వాహనానికి తగినంత దూరం పాటిస్తూ, దాని సిగ్నల్స్‌ను గమనించడం ద్వారా అకస్మాత్తుగా బ్రేక్ వేయాల్సిన పరిస్థితులను నివారించవచ్చని తెలిపారు.

వాయిదా వేసుకోవాలని ఆయన సూచించారు. ప్రయాణంలో పరిస్థితులు అనుకూలంగా లేకపోతే వేగం తగ్గించి నిదానంగా వాహనం నడపడం ద్వారానే ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. పొగమంచు పరిస్థితుల్లో ఫాగ్ లైట్లు, పార్కింగ్ లైట్లు, లో-బీమ్ హెడ్‌లైట్లు మాత్రమే ఉపయోగించాలని, హై-బీమ్ లైట్లు పొగమంచుపై ప్రతిబింబించి విజిబిలి పొగమంచు అధికంగా ఉన్నప్పుడు ఓవర్‌టేక్ చేయడం పూర్తిగా మానుకోవాలని తెలిపారు. అత్యవసరంగా రోడ్డు పక్కన ఆగాల్సి వస్తే, రహదారికి కొంత దూరంగా వాహనాన్ని ఆపి హజార్డ్ లైట్లు ఆన్ చేసి ఉంచాలని సూచించారు. పొగమంచు వాతావరణంలో ప్రజలు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు.

## మండలంలో శాశ్వతంగా రోడ్లు, ఇతర మరమ్మత్తులు చేపట్టాలి

- బిఆర్ఎస్ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు

**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)**
మండలంలో శాశ్వతంగా రోడ్లు, ఇతర మరమ్మత్తులు చేపట్టాలని బిఆర్ఎస్ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు.బుధవారం బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపుమేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, కొత్త గూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆదేశాలతో బిఆ ర్ఎస్ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో లక్ష్మీదేపల్లి మండలం లోని వెంకటేశ్వర కాలనీ పంచా యతీ నుండి హేమ చంద్రపురం కారుకొండ క్రాస్ రోడ్ వరకు, లోతు వాగు ఏరియాలోని గిరి ప్రసాద్ కాలనీ వద్ద ఇల్లందు రోడ్డు, లోతు వాగులోని మాదిగపోలు క్రాస్ నుండి ఇల్లందు క్రాస్ రోడ్ వరకు ఉన్న రోడ్డు మరమత్తులు చేపట్టాలన్నారు. అదేవిధంగా లక్ష్మీదేవిపల్లి మండలం



లోని ఇంటర్నల్స్ రోడ్లు గుంట లు ఏర్పడి అద్వానంగా ఉన్నందున వాటిని వెంటనే శాశ్వతంగా మరమ్మత్తులు చేపట్టాలని లక్ష్మీదేవిపల్లి మండలం ఎంపీడీవోకి డిమాండ్ నోట్ అందచేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్ పాషా, ఆత్మ కమిటీ డైరెక్టర్ పొగాకు వెంకటేశ్వర్లు, మాజీ వార్డ్ మెంబర్లు శ్రీకాంత్ నాయక్, పొదిలి వెంకటాచలం, చిర్రా వెంకన్న, కోట రాంబాబు, గోనె సురేష్, తంబళ్ల శ్రీనివాస్, కొంపల్లి వెంకన్న, పరిపూర్ణచారి, రాజావరపు మురళి, రాంజీ తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనకు అనేక సంస్కరణలు

## -ప్రవేశపెట్టిన ఇందిరా గాంధీ
## -ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

భారత దేశ మొదటి మహిళా ప్రధాన మంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండలం వి.ఎం బంజర్ రింగ్ సెంటర్లో పెనుబల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశపు రెండవ ప్రధానిగా మొదటి మహిళా ప్రధానమంత్రిగా 1966 నుండి 1977 వరకు 1980 నుండి 1984 భారత ప్రధానిగా దేశానికి సేవలు అందించ్చారనిఅన్నారు. అనేక సంస్కరణను అమలు చేసారని కొనియాడారు. బ్యాంకులు జాతీయకరణ, భూమి సీలింగ్ చట్టాలు అమలు చేసారని అన్నారు. పేదరిక నిర్మూలన కొరకు 20 సూత్రాలు కార్యక్రమాన్ని అమలుపరిచినారని గరీబ్ హటావో నినాదంతో పేదరిక నిర్మూలన కొరకు కృషి చేసారని తెలిపారు. భూములేని కార్మికులకు ఇల్లు నిర్మాణం చేయడం బానిసత్వం నుండి విముక్తి కొరకు పేదలకు అండగా ఉండడం



హరిత విప్లవం ద్వారా భారతదేశంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసారని వివరించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు చీకటి రామారావు, అలుగోజు చిన్న స్వామి, ఈడ కమలాకర్ రావు, మేక తోటి కాంతయ్య,బోర్రా కోటేశ్వరావు, గోగినేని రమేష్, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, చిలుకు బత్తుల చెన్నారావు,మెట్టుపల్లి కిరణ్, జిల్లెల్ల నరసింహ స్వామి, ఎస్.కె భాషా, గోదా చెన్నారావు, భూక్య ప్రసాద్, బెల్లంకొండ సత్యం, మల్లెల రాజా, ముత్తం సత్యం, బాజీ నాయక్, కాటిని చెన్నకేశవ గారు వేముల నరసింహారావు, ఆ చంటి శ్రీనివాసరావు, నాగేందర్, వేముల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ సాంబశివరావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

జర్నలిస్ట్ సాంబశివరావు కుటుంబాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి పరామర్శించారు. జర్నలిస్టు సాంబశివరావు మృతి తీరని లోటని ఆయన కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహ రెడ్డి,కామేపల్లి సహకార సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి జగన్నాథరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దమ్మలపాటి సత్యనారాయణ,అజ్మీరా.రాంధాస్, దొడ్డిగర్లను ఐదరం, అజ్మీరా.భాస్కర్, కొర్రా.రాములు,భూక్యా.సీతారాములు, భూక్యా.సీతారాములు తదితరులు పాల్గొన్నారు.



యాదవ్ సూర్య నాగేశ్వరరావు సత్తి వీరబాబు యాదవ్ , మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

**ఘనంగా ఇందిరాగాంధీ జయంతి**

కామేపల్లి నవంబర్.19.ఘనంగా ఇంధిరా గాంధీ జయంతి ని మండల పరిధిలోని వాడవాడలా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు జరుపుకున్నారు.సాతానిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాధాత్ బాబు నాయక్ గ్రామ అధ్యక్షుడు కీసర నరసింహారెడ్డి గమ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రభుదాస్ యలమద్దీ.నరసింహారావు , ప్రసాద్ , ఎల్లంకి నవీన్ మహిళా నాయకురాలు విజయలక్ష్మి , వీరు నాయక్ కన్నబోయిన శ్రీనివాసరావు

**ప్రభుత్వ ఆసుపత్రికి ఈసీజీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేసిన డాక్టర్ నెల్లూరి చందన**

కామేపల్లి నవంబర్ 19. కామేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి ప్రజలకు మరిన్ని ప్రభుత్వ వైద్య సేవలు అందించేందుకు అత్యవసరమైనంగా ఈసీజీ ని ఏర్పాటు చేయాలని కామేపల్లి మండల ప్రభుత్వం వైద్య అధికారి డాక్టర్ నెల్లూరు చందన ఇల్లందు ఎమ్మెల్యే కోరం. కనకయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందించి సమస్యను పరిష్కరించుటకు వంతు కృషి చేస్తానని అన్నారు.

# నషా ముక్త భారత్ - కుశాల్ భారత్"

## -దరిపల్లి అనంతరాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**




దరిపల్లి అనంతరాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో "నషా ముక్త భారత్ – కుశాల్ భారత్" కార్యక్రమం భాగంగా డ్రగ్స్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. దేశవ్యాప్తంగా జరుగుతున్న నషా ముక్త భారత్ అభియాన్ పూర్తిగా ఐదు సంవత్సరాలను పూర్తి చేసుకున్న ఈ సందర్భంగా, కళాశాల విద్యార్థులందరితో డ్రగ్స్కు దూరంగా ఉండే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ ప్రతిజ్ఞలో విద్యార్థులు "మేము ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ వాడకానికి లోను కాకుండా, మా చుట్టుపక్కల ఉన్న వారిని కూడా ఈ దుష్ప్రభావాల నుంచి దూరంగా ఉంచడానికి కట్టుబడి ఉంటాము" అని సంకల్పం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపల్ మరియు అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్, %చీవీణ% యూ కోఆర్డినేటర్ కె. మానస, సిడిపిఓ కమల ప్రియ, సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్ బి. అరుణ, కళాశాల వైస్ ప్రిన్సిపల్ చైతన్య, కళాశాల ఏవో ఆచార్య చిరంజీవి పాల్గొని విద్యార్థులకు మార్గదర్శక సూచనలు అందించారు.అతిథులు మాట్లాడుతూ, యూత్ భవిష్యత్ భారతదేశానికి వెన్నెముక అని, డ్రగ్ ఫ్రీ క్యాంపస్ మాత్రమే కాకుండా డ్రగ్ ఫ్రీ సొసైటీ నిర్మాణంలో ప్రతి విద్యార్థి చైతన్యవంతుడిగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలపై విద్యాకరమైన సమాచారం అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

## – పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన డాక్టర్ మట్ట.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



బుధవారం నాడు భారత తొలి మహిళా ప్రధానిగా అమూల్యమైన సేవలందించిన స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయురాలు విగ్రహానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పూలమాల వేసి ఘన నివాళులు అనిపించినారు .ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్, సత్తుపల్లి పట్టణం, మండలం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# బంగారు పతకం సాధించిన వేణునూతుల మౌనిక

## – భగవద్గీత పఠనంలో అసమాన ప్రతిభ.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



మండల పరిధిలోని బేతుపల్లి గ్రామానికి చెందిన వేణునూతుల మౌనిక భగవద్గీత పఠనం లో తన అసమాన ప్రతిభనుప్రదర్శించి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. వివరాలలోకి వెళితే బేతుపల్లి గ్రామానికి చెందిన అంకమ్మ తల్లి ఆలయ అర్చక స్వామి ధర్మపత్ని అయిన వేణునూతుల మౌనిక భగవద్గీత లోని 18 అధ్యాయాల లోని 700శ్లోకాలను,కంఠస్థం చేసింది. ఇటీవల ఆన్లైన్ లో నిర్వహించిన పోటీలో పాల్గొని బంగారు పతకం సాధించింది. ఇ బంగారు పతకాన్ని మౌనిక మైసూరు దత్త పీఠాధిపతి సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా స్వీకరించనున్నట్లు ఆమె తెలియచేసారు. ఈ విజయాన్ని తన గురువు అయిన మాడుగుల రమ్యకు అంకితం చేస్తున్నట్లు తెలియచేసారు. ఈ సందర్భంగా బేతుపల్లి గ్రామస్థులు మౌనికకు అభినందనలు తెలిపారు.

# మనస్థాపంతో వివాహిత ఆత్మహత్య

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



సూరయ్య బంజర్ గ్రామంలో విషాదం నెలకుంది.అనారోగ్య సమస్యలతో ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య కు పాల్పడిన ఘటన బుధవారం పెనుబల్లి మండలం సూరయ్య బంజర్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూరయ్య బంజరు గ్రామానికి చెందిన కోలా నాగవేణి (28) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతుంది. హాస్పిటల్ కు వెళ్లి చికిత్స తీసుకున్నప్పటికి అనారోగ్యం తగ్గక పోవడంతో మనస్థాపనకు గురైంది. బుధవారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య కు పాల్పడింది. గమనించిన బంధువులు పెనుబల్లి ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతురాలు కి భర్త ఇద్దరు పిల్లలు ఉన్నారు. వి.ఎం బంజర్ పోలీస్ స్టేషన్ యస్ఐ వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మధిరలో ఘనంగా ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలు



**మధిర సూర్య మేజర్ న్యూస్:**
మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె దేశానికి చేసిన సేవలపై కొనియాడారు. భారత దేశం లో పేద బడుగుబలహీన, మైనారిటీ వర్గాల అభివృద్ధికి భూమి లేని పేదలకు భూములు పంచిన ఘనత ఇందిరమ్మదే అన్నారు. బ్యాంకులను జాతీయం చేసి ఇళ్ళు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు కట్టించిందని ఆమె దేశానికి చేసిన సేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిలారి సత్యనారాయణరెడ్డి మండల కిసాన్ సేల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య సేవాదళ్ అధ్యక్షుడు అదురి శీను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పతేపరపు సంగయ్య ఆత్మ కమిటీ డైరెక్టర్ మైలవరపు లక్ష్మి స్వాతి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు సాలిక సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పగిడిపల్లి దేవిడ్, ఊట్ల రాంబాబు, కోటా దేవిడ్, మైలవరపు చక్రి, షేక్ గౌసుద్దీన్, ఎండి రహీం తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# నేడే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభ...

## -హాజరుకానున్న జిల్లా,రాష్ట్ర నాయకులు...



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం గ్రామం వద్ద గల జీవీఆర్ ఫంక్షన్ హాల్ లో నేడు ఎస్ఎఫ్ఐ 47వ జిల్లా మహాసభ జరగనున్నట్లు ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్ తెలిపారు. ఎస్ఎఫ్ఐ మహాసభకు జిల్లా నలుమూలల నుంచి 200 మంది డెలిగేట్స్ హాజరవ ుతారని,డెలిగేట్స్ కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ మహాసభకు ఎస్ఎఫ్ఐ జిల్లా,రాష్ట్ర నాయకులు,మాజీ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. భవిష్యత్తులో విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం ఈ మహాసభలో వ్యూహరచన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ కార్యదర్శి గాదె వరుణ్ కుమార్,ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు,పాలేరు ఇంచార్జ్ కొమ్ము శ్రీనివాస్,పీఎన్ఎం జిల్లా నాయకులు నందిగామ కృష్ణ,శానం వీరబాబు, వ్యకాస జిల్లా నాయకులు వడ్లమూడి నాగేశ్వరరావు ఉన్నారు.

# భవిష్యత్ తరాలకు కలుషితం లేని ప్రకృతిని అందిద్దాం

**- ప్రతి విద్యార్థికి పర్యావరణం పై అవగాహన కల్పించాలి**
**- వాటర్ హార్వెస్టింగ్ పిట్ ను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ కే నరసింహ .**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, నాబార్డ్ సంయుక్తం గా నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాంలో భాగంగా మెడిసన్ గార్డెన్,కిచెన్ గార్డెన్, వాటర్ హార్వెస్టింగ్ పిట్, కంపోస్ట్ పిట్,జనరల్ ప్లాంటేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అడిషినల్ డైరెక్టర్ శ్రీనివాస చారి, ఏ యం ఓ ప్రభాకర్ రెడ్డి, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ చైర్మన్ లక్ష్మారెడ్డి, యంగ్ ఎర్త్ లీడర్స్ రాష్ట్ర కో. ఆర్డినేటర్ యానాల వెంకట్ రెడ్డి,సత్తుపల్లి మండల విద్యాధికారి ఎన్. రాజేశ్వర రావు లు పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పర్యావరణ పై అవగాహన కల్పించి భవిష్యత్తుతరాలకు కలుషితం లేని ప్రకృతిని అందిద్దామని అన్నారు. మా తరం వారు కలుషితం లేని ప్రకృతిని చూశాం కానీ ఈ రోజుల్లో భూమి నీరు గాలి చివరికి మనం తినే ఆహారం కూడా కలుషితమై ప్రజల ప్రాణాలు తీసేస్తున్నాయి. నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు పెద్దలు కావున మంచి ప్రకృతిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మీపై ఉంది మీ పాఠశాలలో



ప్రతి ఒక్కరి పుట్టినరోజు సందర్భంగా ఒక మొక్క నాటి మళ్లీ సంవత్సరం తర్వాత మీ పుట్టినరోజుకి మళ్లీ మొక్క యొక్క పుట్టినరోజు చేసి సమాజానికి ఆదర్శంగా నిలవాలని, ప్రతి రక్ష బంధన్ రోజు వృక్షాబంధన్ చేసి మీ కుటుంబంలో ఒకరిగా గుర్తించాలని అన్నారు. మెడిసన్ గార్డెన్,కిచెన్ గార్డెన్, వాటర్ హార్వెస్టింగ్ పిట్, కంపోస్ట్ పిట్,జనరల్ ప్లాంటేషన్ ల ఉపయోగాలు పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పుడమి సంపాదకులు రమేష్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. నాగేశ్వరరావు, మెంటార్ టీచర్ శ్రీదేవి,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఎర్త్ లీడర్స్ సిజీ ఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**
మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు పురస్కరించుకొని మం డల కేంద్రంలో బుధ వారం వేంసూర్ మాజీ సర్పంచ్ ఎండి ఫైజుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలతో పాటు, దేశ రక్షణ కోసం ఇతర దేశాలతో దేశ రక్షణ కోసం ఎంతో పాటు పద్దారని కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కాసర చంద్రశేఖర్ రెడ్డి బొమ్మన బోయిన వెంకటేశ్వరరావు పల్లెల్లి నరసింహారావు ఎర్ర సత్యనారాయణ రంగారెడ్డి ఇమామ్ పాషా నాయుడు బాబుజి బింగి గాంధీ తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**-మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు**
**-ఘనంగా నూకల వాసు పుట్టినరోజు వేడుకలు వేద పండితులు ఆశీర్వచనం కేక్ కటింగ్**
**-40 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ**

**వైరా సూర్య ఆర్సీ :-**
వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ నూకల శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా వేద పాఠశాల కు బియ్యం కూరగాయలను వేద పాఠశాల పిల్లలకు దుప్పట్లు నిరుపేదలకు 40 మందికి రగ్గులు పంపిణీ చేశారు. పుట్టినరోజు పురస్కరించుకొని నూకల శ్రీనివాసరావు వాణిశ్రీ దంపతులను వేద పండితులు దుర్భాకుల కుమార్ శర్మ అవధాని ఆశీర్వదించారు అనంతరం కేక్ కటింగ్ చేశారు ఈ సందర్భంగా వైరా మార్కెటింగ్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు మాట్లాడుతూ వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలను అందిస్తూ అన్ని వర్గాల వారి ఆదరాభిమానాలు చూరకుంటున్నారని క్లబ్బు సభ్యుల పుట్టినరోజు పెళ్లిరోజు కార్యక్రమాల్లో సేవలందించటం పట్ల ఆయన ప్రశంసించారు అదేవిధంగా ఎంతో మంది నిరుపేదలువిద్యార్థులను లయన్స్ క్లబ్ ద్వారా సేవలందించారని ఈ సందర్భంగా పేర్కొన్నారు క్లబ్ సేవలను ఆయన అభినందించారు ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావ్ చింతలపూడి వెంకటేశ్వరరావునూకల ప్రసాదరావు అన్నపూర్ణ గజ్జల కృష్ణమూర్తి మణి మిట్టపల్లి కిరణ్ కుమార్ రంగా రమేష్ మిట్టపల్లి రాఘవరావు సంగిశెట్టి వెంకటేశ్వర్లు కొణతాలపల్లి సుబ్బారావు కొణతాలపల్లి నగేష్ పోశం శ్యాం కుమార్ ఎంద్రపుడి శంకర్ రంగా సింహాద్రి తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు....



# బైక్‌పై వీర విన్యాసాలు...

## -. ఇదేంటని ప్రశ్నిస్తున్న నెటిజెన్లు

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఏదులాపురం పరిధిలో మద్దులపల్లి గ్రామంలో ఖమ్మం టు హైదరాబాద్ హైవే రోడ్డుపై యువకులు బైక్ రైడింగ్ చేస్తూ హల్ చేస్తున్నారు. ప్రజలు భయభ్రాంతు లకు గురి చేస్తూ విన్యాసాలు చేస్తున్నారు. గుర్తు తెలియని యువకులు బైకుపై నెంబర్ ప్లేట్ కూడా లేకుండా విన్యాసాలు చేస్తూ హైవే రోడ్డుపై చేస్తుండటంతో ఇదేంటని మేడిజనులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.



# కూసుమంచిలో దివంగత ప్రధాని ఇందిరాగాంధీకి ఘన నివాళి..

**-ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు....**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

దివంగత ప్రధాని ఉక్కు మహిళ భారతరత్న ఇందిరాగాంధీ 108వ జయంతి కూసుమంచి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... దేశ ఖ్యాతిని పెంచి కాంగ్రెస్ నాయకులు ఉక్కు మనిషిగా పేరు పొందిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతోందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో అన్ని వర్గాల వారి అభ్యున్నతి కోసం కృషి చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం కులాల మధ్య పోరాటం నడుస్తుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను ఓటు బ్యాంకులా వాడుకుంటున్నారని ఆరోపించారు. ప్రజా – సంక్షేమం కోసం పోరాడి దేశం కోసం ప్రాణ . త్యాగం చేసిన వారిలో ఇందిరమ్మ కుటుంబం ఉందన్నారు. కార్యక్రమంలో క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, జూకూరి గోపాల్ రావు, బెల్లంకొండ వెంకన్న, ఎడవెల్లి రామిరెడ్డి, మహమ్మద్ హఫీజుద్దీన్, భారీ వీరభద్రం, గుండా భూపాల్ రెడ్డి,అంతోటి వెంకన్న,కనతాల నాగయ్య,చాట్ల పరశురామ్, బెల్లంకొండ కిరణ్, బెల్లంకొండ శరత్,తంగెళ్ళ చంద్రయ్య,గుగులోతు బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దలు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# ప్రచార జాతకు ఘనస్వాగతం పలకాలి

**- సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఈనెల 24న కూసుమంచి వద్దకు చేరుకోనున్న ప్రచార జాతకు ఘన స్వాగతం పలకాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం కౌన్సిల్ సమావేశాన్ని గిరి ప్రసాద్ భవన్ లో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు ఉన్నం రంగారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ... సిపిఐ శతాబ్ది ఉత్సవాల విజయవంతానికై నల్లగొండ నుంచి బస్సు జాత ఖమ్మం నగరానికి వస్తున్నట్లు తెలిపారు. ఈ జాతకు ఖమ్మం రూరల్ మండలంలోని సిపిఐ శాఖల నుంచి కామ్రేడ్స్ పెద్ద ఎత్తున తరలి వెళ్లి విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ... చరిత్రలో నిలిచిపోయే విధంగా శతాబ్ది వేడుకల ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ఇది ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికి దక్కిన గౌరవంగా కొనియాడారు. కావున సిపిఐ శ్రేణులు ఊరు, వాడలలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించి వేడుకకు కుటుంబ సభ్యులతో సహా కదలి రావాలన్నారు. అనంతరం బస్సు జాత విజయవంతానికై ముఖ్య నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు సిద్దినేని కర్ణ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మెదకంటి చిన్న వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పగిళ్ల వీరభద్రం, వెంపటి సురేందర్, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఘనంగా దివంగత ప్రధాని ఇంధిరాగాంది జయంతి వేడుకలు..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్ 19)మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత మాజీ భారత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకొని,కారేపల్లి బస్టాండ్ సెంటర్ నందు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరుపేదల పెన్నిధిని, నిరుపేదలకు గుడ్డ, కూడు, ఇందిరమ్మ ఇల్లు,టెలి కమ్యూనికేషన్,పారిశ్రమలు స్థాపించారు. దేశ ప్రగతికి ఎంతో ఉపయోగపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, టౌన్ అధ్యక్షులు పోల గాని శ్రీనివాస్ రావు, సీనియర్ నాయకులు అడ్డగొడ్డ ఐలయ్య, ఎం.డి అనీఫ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదర్ టోనీ, బద్రి నాయక్, ఆదెర్ల రాములు, తాజుద్దీన్, బోళ్ల రమేష్, షేక్ రఫీ, సంగు నాగయ్య, సక్రు, యాకోబ్,జగన్నాథం, రవి,మంగయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాన్ని తీర్చిదిద్దిన ఆదర్శవంతురాలు సేవురి

**-సేవురికి నివాళ్లు అర్పించిన నేతలు**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్ 19)మారుమూల గిరిజన గ్రామంలో ఉన్న తన పిల్లలను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దిన భూక్యా శేవురి ఆదర్శవంతురాలని సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావుఅన్నారు. కారేపల్లి మండలం రూప్లాతండాలో బుధవారం భూక్యా సేవురి సంస్మరణ కార్యక్రమంలో జరిగింది. ఈకార్యక్రమానికి హాజరైన ఆయన సేవురి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. సేవురి కూమారులు భద్యా, బాలు, లాల్సింగ్, వాల్యా, కుమార్తెలు శాంతి, ర%ఖ%్నీ లను పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు బానోత్ దేవ్లానాయక్, వాంకుడోత్ జగన్, మాజీ సర్పంచ్లు భూక్య రంగారావు. ధరావత్ కిషన్. భూక్య సైదా, గ్రామ పెద్దలు తుళ్లూరు వెంకటేశ్వర్లు(బాబు), కరపటి సీతారాములు, మేకల వీరన్న, వడ్డూరి వీరబాబు, అయినాల రామలింగయ్య, సూర సుబ్బారావు. కల్తీ రామచంద్రయ్య, సునావత్ గన్యా,చాగంటి వెంకటేశ్వర్లు, చంద్రు, భూక్య పూల్సింగ్, తావూరియా, దస్రు, బద్దులాల్,రవీందర్, బాలాజీ, రాము, హరిదాస్, రవి, వెంకన్న, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## వడ్లమూడి రాహేళమ్మ (వీరమ్మ ) దశదిన కార్యక్రమం

**-పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

బుధవారం నెలకొండపల్లి మండలం కొనయిగూడెం అనంతనగర్ కి చెందిన వడ్లమూడి రాహేళమ్మ (వీరమ్మ) దశదిన కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళ్ళు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమం లో వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మా కమిటీ డైరెక్టర్ ఎన్.పి. చారీ, కళ్లెం శేషి రెడ్డి, సుంకర భద్రా చారీ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో వైభవంగా మహా శివ పడిపూజ కార్యక్రమం

**-తరలివచ్చిన భక్తులు**







**వైరా సూర్య ఆర్సి ః**

వైరా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో పాత శివాలయంలో మంగళ వారం రాత్రి శివ మహా పడిపూజను బ్రహ్మశ్రీ కేతముక్కల సురేష్ కుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ పడిపూజ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం 12 మెట్ల పూజ నిర్వహించి భజనలుచేశారు 12 మెట్లపై 12 కర్పూరాలు పెట్టి పడి కాల్చారు పడి పూజ లో పాల్గొన్న భక్తులు శివనామస్మరణ జపించారు ఉదయం కార్తీక మాసం 28 రోజున శివుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు పడిపూజ అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైరా పట్టణం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదం అందించారు భక్తులు స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు

## కేజీబీవీలో బాల్య వివాహాలపై అవగాహన



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్ 19) కారేపల్లి కస్తూర్బాగాంధీ విద్యాలయంలో బుధవారం బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చైల్డ్ రైట్ కన్వెషన్ వీక్ ను పురస్కరించుకొని విద్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినులు నాటికలు, పాటలతో అవగాహన కల్పించారు. బాల్య వివాహాలతో అనేక అనర్ధాలు చోటుచేసుకుంటాయన్నారు. బాలికలు మానసికంగా, శరీరకంగా ఎదుగుల లేకుండా వివాహాలు చేయటం చట్టవిరుద్ధమని విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ జి.ఝాన్సీసౌజన్య అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మమత, సీహెచ్.ఝాన్సీ, స్వాతి, ఎండీ.షాహినాసుల్తానా, బి.రమ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

-యు.ఎస్.ఎఫ్. ఐ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక
-జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా బోయినపల్లి అనిల్, బోట్ల సాగర్ ఎన్నిక
-రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ విడుదల పట్ల కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి
-యు.ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తాటికొండ రవి, మాదం తిరుపతి




ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్ ):
భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యు.ఎస్.ఎఫ్ఐ ) ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా స్థాయి సదస్సును నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి, రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి డిమాండ్ చేశారు.ప్రభుత్వ సంక్షేమ గురుకులాల్లో మౌలిక వసతులు కల్పించి,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు.కార్పొరేట్ పాఠశాలలో అవలంబిస్తున్న 12 గంటల విద్యాబోధన వల్ల విద్యార్థులు మానసికంగా కృంగిపోతున్నారని దీనిని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అరికట్టాలనీ,పెండింగ్ లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలన్నారు.శిథిలావస్థలో ఉన్న, అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ విద్యాసంస్థలకు సొంత భవనాలు నిర్మించాలి.ఉన్నత డిగ్రీ కోర్సులకు ఫీజులు నిర్ణయించినట్టుగానే పాఠశాల మరియు ఇంటర్మీడియట్ చదువులకు ప్రభుత్వమే ఫీజులను నిర్ణయించి,ప్రభుత్వ విద్యాసంస్థలు విద్యార్థినీలకు రక్షణ కల్పించాలన్నారు.పెండింగ్ లో ఉన్న హాస్టల్ మెస్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలనీ,జిల్లాకు యూనివర్సిటీని ఏర్పాటు ,హాస్టల్లో మెనూ అమలు చేయని వార్డెన్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ విద్యాసంస్థలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు.జిల్లాలో ఖాళీగా ఉన్న ఎంఈఓ, టీచర్, లెక్చరర్, వర్కర్స్ పోస్టులను భర్తీ చేసి,ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న టీచర్స్ కి కనీస వేతనాలు చెల్లించాలన్నారు.కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో అక్రమ ఫీజుల వసూలను నియంత్రణ చేసి,జిల్లాలో పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల స్కాలర్షిప్లను విడుదల చేయాలన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి, రాష్ట్ర కార్యదర్శి మదం తిరుపతి ల సమక్షంలో ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా బోయినపల్లి అనిల్, బోట్ల సాగర్ లను ఎన్నుకోవడం జరిగింది.నూతన ఖమ్మం జిల్లా కమిటీని 17 మందితో ఏర్పాటు చేయడం జరిగింది. .భవిష్యత్తు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు నాయకులు జస్వంత్, యాకూబ్, అమృత్ కుమార్, సాయి, చంటి, లావణ్య, చందన, స్రవంతి, లతీఫా, షాహిన్ సుల్తానా పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని ఇందిరా గాంధీ సేవలు మరవలేనివి

-జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ సేవలు మరవలేనివి అని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో బుధవారం ఇందిరా గాంధీ జయంతి ని నిర్వహించారు.ఆమె చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు.ఆమె స్ఫూర్తి తో నేడు రాష్ట్రంలో పాలన సాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న,వంగవీటి నాగేశ్వరరావు,రెడ్డిమళ్ల బాబురెడ్డి,గూడవల్లి రాంబ్రహ్మం,లక్కం ఏడుకొండలు,గుడిబోయిన వెంకటేశ్వర్లు,జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్,మైశా శంకర్,కొండబాల రాంబాబు,గుడిపాటి ముక్కంటి,కొడిరెక్కల వినోద్,రాయపూడి నారాయ ణరావు,సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సమస్యలను పరిష్కరించాలి

-వార్డుల వారిగా మున్సిపల్ అధికారులు పర్యటించి సమస్యలను పరిష్కరించాలి
-విద్య, వైద్య, విద్యుత్, సైడ్ డ్రైనేజ్, విది కుక్కల బెడదపై అధికారులు దృష్టి పెట్టాలి
-డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం



వైరా సూర్య ఆర్ సి ః
వైరా మున్సిపాలిటీ పరిధిలో మౌలికమైన సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో పార్టీ పట్టణ నాయకులు పైడిపల్లి సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శుల సమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ అధికారుల పరిపాలనలో ప్రభుత్వం సక్రమంగా నిధులు కేటాయించకపోవడంతో విలీన గ్రామాలతో పాటు వైరాలో ప్రజలు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ విద్యాలయాలు, ప్రభుత్వ వైద్యం సక్రమంగా అందటం లేదని, మౌళిక సౌకర్యాలు కల్పించడం లేదని, ప్రణాళిక బద్దంగా అభివృద్ధి జరగటం లేదని విమర్శించారు. విలీన గ్రామాల్లో అనేక ప్రాంతాలు పేదవాళ్లు నివాసం ఉంటున్న ఏరియాలో విద్యుత్తు కల్పించడంలో అధికారులు వైఫల్యం చెందాలని గుర్తు చేశారు. సోమవారం దళితులు నివసిస్తున్న ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు వేశారు కానీ కనెక్షన్ ఇవ్వలేదని, పేదలు, దళితులు నివాస ప్రాంతాలపై అధికారుల వివక్షత చూపుతున్నారని విమర్శించారు. లాలాపురం, పల్లిపాడు, ప్రాంతాల్లో వర్షాకాలంలో వరద నీరు నిల్వ ఉండి ప్రజలు ఇబ్బంది పడుతున్నా కనీసం మున్సిపాల్టీ
అధికారులు కన్నెత్తి చూడలేదని, సిపిఎం ఆధ్వర్యంలో అనేకసార్లు సమస్యలను దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకుండా అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. బ్రాహ్మణపల్లి ప్రాంతంలో విద్యుత్ ట్రాన్స్ఫర్ కాలిపోయి ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవట్లేదని, వెంటనే అధికారులు స్పందించి ఆ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కుక్కలు, కోతుల బెడదతో ప్రజలు బెంబెలెత్తి పోతున్నారని, ప్రత్యామ్నాయం చూపకుండా అధికారులు ప్రజల ఫిర్యాదులను పట్టించుకోవట్లేదని, వెంటనే మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డులలో కుక్కలు కోతుల బెడద నివారించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ అధికారులు అన్ని వార్డులు పర్యటించి ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సిపిఎం ఆధ్వర్యంలో అనేక సమస్యలపై ఆందోళన పోరాటాలు నిర్వహించామని, భవిష్యత్తులో జరిగే పోరాటాల్లో ప్రజలందరూ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, హరి వేంకటేశ్వరరావు, సంక్రాంతి నర్సయ్య, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, అనుమోలు రామారావు, తోట కృష్ణవేణి, కంసాని మల్లికాంబ, బెజవాడ వీరభద్రరావు, సంక్రాంతి పురుషోత్తమరావు, యనమద్ది రామకృష్ణ, పాపగంటి రాంబాబు, ఎరువ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం బూటకపు ఎన్కౌంటర్లు ఆపాలి

- తెలంగాణ ఉద్యమకారులసమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గౌరవరపు జగదీష్



వైరాసూర్య ఆర్సి ః
దేశంలో మావోయిస్టుల మీద జరుగుతున్న బూటకపు మారణకాండని ఆపాలని, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోరిపల్లి శ్రీనివాస్ మాదిగ పేర్కొన్నారు.
కగారు పేరుతో బిజెపి ప్రభుత్వం దేశంలో ప్రజల పక్షాన పోరాడే ఉద్యమకారులపై, సైనిక నిర్బంధాన్ని ప్రభుత్వం తీవ్రతరం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. మావోయిస్టులు ఆదివాసీలు ప్రజా సమస్యల మీద పోరాడుతున్నటువంటి ఉద్యమకారులని ప్రజా సమస్యలు పరిష్కరించకుండా ఉద్యమకారులను మట్టు పెట్టడం అనేది, రాజ్యాంగ వ్యతిరేకంఅని అన్నారు. మోడీ ప్రభుత్వం అమీషా నాయకత్వంలో ప్రశ్నించే గొంతుకులను నులిమేస్తుందని ఆయన విమర్శించారు. కార్పొరేట్ శక్తుల దోపిడి ఉన్నంతవరకు తిరుగుబాటు ఉంటదని ఆయన తెలిపారు. మావోయిస్టు నేత హైడ్మని ఎన్కౌంటర్ పేరుతో హత్య చేయటం దుర్మార్గమన్నారు.రాజ్య హింసని మీడియా నిష్పక్షపాతంగా ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. కార్పొరేట్ సంస్థలకి ప్రజలను బానిసలు చేయడానికి బిజెపి ప్రభుత్వం కంకణం గట్టుకుందని ఆయన తెలియజేశారు. భారతదేశ సంపదని కార్పొరేట్ సంస్థలు కట్టబెట్టడానికి మోడీ ప్రభుత్వం సిద్ధమైందని తెలిపారు. ఎన్కౌంటర్ పై సెట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మావోయిస్టులు జనజీవనంలో విలీతమై ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సూచించారు మావోయిస్టుల మీద జరుగుతున్నటువంటి మారణకాండను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని పేర్కొన్నారు.

# 'సామినేని హత్య'పై దశలవారీ పోరాటాలు

**- నిందితుల అరెస్ట్ కు 25న నిరసన దీక్ష**
**-ఇది ముమ్మాటికీ రాజకీయ హత్యే..!**
**-రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు పార్టీల నిర్ణయం**
**-సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం**
**-హాజరైన బీఆర్ఎస్, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్, న్యూడెమోక్రసీ నేతలు**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

చింతకాని మండలం పాతర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్, సీపీఐ(ఎం) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు సామినేని రామారావు హత్యకేసు విచారణ పక్కదోవ పట్టేలా సాగుతోందని, ఘటన జరిగి 20 రోజులైనా నిందితులను అరెస్టు చేయటంలో పోలీసుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ 25వ తేదీన దీక్ష చేపట్టాలని వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నేతలు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) మధిర డివిజన్ కమిటీ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు అధ్యక్షతన ఖమ్మంలోని సుందరయ్య భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి (బీర్ఎస్, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్, న్యూడెమోక్రసీ, వివిధ ప్రజాసంఘాల నేతలు హాజరయ్యారు. రామారావు హత్యపై దశలవారీ పోరాటాలు చేపట్టాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా సమష్టి ఉద్యమానికి పిలుపునిచ్చారు.

**కుట్రపూరిత కోణంలో విచారణ: పోతినేని సుదర్శన్ రావు**

కుట్రపూరిత కోణంలో రామారావు హత్యకేసు విచారణ సాగుతోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఆరోపించారు. హత్య జరిగిన అక్టోబర్ 31వ తేదీన రామారావు సతీమణి స్వరాజ్యం ఫలానా వారు ఈ హత్యకు పాల్పడ్డారని పోలీసులకు ఫిర్యాదు చేసినా హంతకులను, కుట్రపన్ని హత్య చేయించిన వారిని ఇంతవరకూ అరెస్టు చేయలేదన్నారు. పోలీసు విచారణ హంతకులను, హత్యకు కుట్రదారులను పట్టుకునే పద్ధతిలో కాకుండా రామారావు కుటుంబం పైనో, ఆయన జీవితకాలం విశ్వసించిన పార్టీపైననో నేరం మోపే పద్ధతిలో సాగుతోందన్నారు. పిటిషన్ లో పేర్కొన్న నేరస్తులను ఇప్పటి వరకూ ఒక్కసారి కూడా విచారించలేదన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఒత్తిడి వల్ల నిందితుల నిర్ధారణలో జాప్యం జరుగుతోందన్నారు. నిందితులు అధికార పార్టీకి చెందిన వారు కావటంతో కేసు వివారణ సరిగా చేయకుండా పోలీసులు నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రామారావు హంతకులను వెంటనే అరెస్టు చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునిస్తామని, ఈ నిరసనలకు కలిసి రావాల్సిందిగా ఆయా పార్టీల నేతలకు పోతినేని విజ్ఞప్తి చేశారు.

**కిరాయి హత్యం సంస్కృతి ప్రమాదకరం : తాతా మధుసూదన్**

కిరాయి హత్యల సంస్కృతిని ఆదిలోనే తుంచకపోతే మిగతాపార్టీల నాయకులకూ ప్రమాదమని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆందోళన వ్యక్తం చేశారు. రామారావు హత్యను రాష్ట్ర సమస్యగా పరిగణించి తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ భావ ఘర్షణకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తుంది తప్ప భౌతిక దాడులకు తమపార్టీ మద్దతు ఉండదన్నారు. హత్య జరిగి 20 రోజులైనా నిందితులను అరెస్టు చేయకపోగా.. పక్కదోవ పట్టేలా విచారణ సాగిస్తున్న పోలీసు అధికారులను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. మధిర, పాలేరు నియోజకవర్గంలో అక్రమ పద్ధతుల్లో కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ఉపముఖ్యమంత్రి సతీమణి మల్లు నందిని షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్నదన్నారు. విచారణలో జాప్యం ప్రభుత్వ, పోలీసుయంత్రాంగానికి సిగ్గు చేటన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులుండి ఓ మంచి మనిషిని పొట్టన పెట్టుకున్న నిందితులను అరెస్టు చేయలేకపోతుండటాన్ని తప్పుబట్టారు. రామారావు హత్యోదంతంపై చేసే ఎలాంటి కార్యక్రమాలకైనా బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు.

**ఇదీ ముమ్మాటికీ రాజకీయహత్యే: సండ్ర వెంకటవీరయ్య**

రామారావుది ముమ్మాటికీ రాజకీయహత్యేనని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. కిరాయి హత్యల సంస్కృతిని ఖండించాల్సిందేనన్నారు. మధిర నియోజకవర్గంలోనే మరో హత్యోదంతం గోవిందాపురం కేసు విచారణ ట్రయల్ రన్ జరుగుతుంటే పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను తప్పించటాన్ని బట్టి అధికారపార్టీ కేసుల విచారణను ఏరకంగా పక్కదోవ పట్టిస్తుందో అర్థం చేసుకోవచ్చన్నారు.

**న్యాయబద్ధ విచారణ చేయాలి : లింగాల కమలరాజ్**

రాజకీయ హత్య కాదేమో..! అని ప్రజలను నమ్మించే ధోరణిలో కాంగ్రెస్ తీరు ఉందని జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమలరాజ్ ఆరోపించారు. ఈ కేసు విచారణ న్యాయబద్ధంగా సాగటం లేదన్నారు. తలైవీ (భట్టి సతీమణి) మెప్పు కోసం పోలీసు యంత్రాంగం పని చేస్తోందన్నారు. ఉన్నత రాజకీయ నాయకునిగా వేషం ఉంటే సరిపోదు... దాని వెనుక ఉన్న ద్వేషానికి నిదర్శనమే మధిర నియోజకవర్గంలో సాగుతున్న హత్యల



పరంపర అని వ్యాఖ్యానించారు.

**పక్కదారి పట్టేలా విచారణ: దండి సురేష్**

రామారావు హత్యకేసు పక్కదారి పట్టేలా విచారణ సాగుతోందని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆరోపించారు. రామారావు హత్యను తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. కేసు విచారణలో పోలీసు, ప్రభుత్వయంత్రాంగం తీరు అనుమానించేలా ఉందన్నారు.

**విచారణలో ఉద్దేశపూర్వక జాప్యం: గోకినేపల్లి వెంకటేశ్వర్లు**

అధికారపార్టీ ఒత్తిడికి తలొగ్గి నిందితులను పట్టుకోవటంలో పోలీసులు ఉద్దేశపూర్వక జాప్యం చేస్తున్నట్టుగా కనిపిస్తోందని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఆధిపత్యం కోసం హత్యచేసినట్టు స్పష్టంగా కనిపిస్తున్నా.. ఇలా రాజకీయ హత్యకాదని అంటే మరి ఎలాంటి హత్యో నిరూపించాల్సిన బాధ్యత ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క పైనే ఉందన్నారు.

**హత్యలతో కమ్యూనిస్టుల వెనక్కు నెట్టలేరు : లక్ష్మీనారాయణ**

రాజకీయ హత్యకాకపోతే మకేంటనేది? నిరూపించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని సీపీఐ(ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. హత్యలతో కమ్యూనిస్టులను వెనక్కునెట్టలేదని అన్నారు. మధిర నియోజకవర్గంలో ఇరుగుతున్న హత్యలకు భట్టి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సామినేని రామారావు కుమారుడు విజయ్, టీడీపీ జిల్లా నాయకులు కేతినేని హరీశ్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచెర్ల భారతి, బండి రమేశ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, బొంతు రాంబాబు, మాదినేని రమేశ్. యర్రా శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఎం. సుబ్బారావు. ఎన్డీ నేతలు పరకాల లక్ష్మి, ముత్యాలు, జాన్ రెడ్డి, బచ్చలకూర రఖాన్సీ, కొల్లేటి నాగేశ్వరరావు, పీడీఎస్ యూ నాయకులు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ గుమ్మంలో శతాబ్ది సంబురం -బూటకపు ఎన్ కౌంటర్లను నిలిపి వేయాలి

**-21న జిల్లాకు శతాబ్ది ఉత్సవ ప్రచార జాతా -నగర సమావేశంలో బాగం హేమంతరావు**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ప్రజా ఉద్యమాల గుమ్మం ఖమ్మంలో శతాబ్ది ఉత్సవ ముగింపు సంబురాలు జరుగుతున్నాయని ఇవి కమ్యూనిస్టు పార్టీ పురోభివృద్ధికి, భవిష్యత్తు ప్రజా ఉద్యమాలకు దోహదం కానున్నాయని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. సభలకు సంబంధించి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఖమ్మం నగర సమితి సమావేశం బుధవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో ఎస్కె జానిమియా అధ్యక్షతన జరిగింది. సభలో హేమంతరావు మాట్లాడుతూ లక్షలాది మంది ప్రజలను కదిలించేందుకు శ్రేణులు పని చేస్తున్నాయని ఇంటింటికి సభ సందేశాన్ని అందజేస్తున్నామన్నారు. దేశంలో జరుగుతున్న బూటకపు ఎన్ కౌంటర్లను వెంటనే నిలిపి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. దశాబ్దాల పాటు ప్రజల కొరకు పని చేసిన వారిని పట్టుకొచ్చి కాల్చి చంపుతున్నారని హేమంతరావు ఆరోపించారు. మావోయిస్టు ఏరివేత పేరుతో కేంద్ర ప్రభుత్వం హింసా పూరిత చర్యలకు పాల్పడి మానవత్వాన్ని మంటగలుపుతుందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారు దొరికితే విచారించి చట్టం ద్వారా శిక్షించాలని అంతే కానీ అడవుల్లోకి తీసుకెళ్లి ఎన్ కౌంటర్ల పేరుతో హతమార్చే హక్కు ఎవరిచ్చారని హేమంతరావు ప్రశ్నించారు. కార్పొరేట్ల కనుసన్నల్లో మోడీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రకృతి సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే నేపంతో అడవుల నుంచి మావోయిస్టులను తరిమేస్తున్నారన్నారు. మడివి హిడ్మా సహా ఇటీవల జరిగిన ఎన్ కౌంటర్లన్నింటిపైన న్యాయ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అపరిపక్వతతో కొందరు బిజెపి నాయకులు రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తున్నారని సమాజం పట్ల మావోయిస్టు ఉద్యమం పట్ల అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నారని ఎర్రజెండాలను తుల నాడే ప్రయత్నం చేయడం మానుకోకపోతే ప్రజలే తగు రీతిలో బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.




**21న ప్రచార జాతా :**

ఈనెల 21న సిపిఐ ప్రచార జాతా ఖమ్మంలోకి రానుందని హేమంతరావు తెలిపారు. ఈనెల 15న మహబూబ్ నగర్ జిల్లా గద్వాల్లో ప్రారంభమైన రెండవ జాతా, నవంబర్ 21న ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలోకి ప్రవేశించనుందన్నారు. నేలకొండపల్లి, ముదిగొండ, ఖమ్మం, వివిపాలెం, కొణిజర్ల, వైరా, తల్లాడ, ఏన్కూరు మీదుగా కొత్తగూడెం జిల్లాలోకి ప్రవేశిస్తుందన్నారు. దారి పొడవునా ప్రధాన కేంద్రాల్లో సభలు జరుగుతాయని హేమంతరావు తెలిపారు. ఈ జాతాకు శాసన మండలి సభ్యులు నెల్లికంటి -సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నర్సింహా నేతృత్వం వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, ఏనుగు గాంధీ, యానాలి సాంబశివరెడ్డి, ఏరియా కార్యదర్శులు నూనె శశిధర్, వరదా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.